



RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 143 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | మంగళవారం - 14 జులై - 2026 | వెల రూ. 5 /-


## ఏసీబీ వలలో అవినీతి తిమింగలం..




2

## ఏసీబీ వలలో హెచ్ఎండీఏ ఉన్నతాధికారి..

- బయటపడ్డ కోట్ల ఆస్తులు

2



# అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదు

- రేవంత్ రెడ్డి

- వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌లను అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించాలని వినతి
- 2028 జూన్ 2 నాటికి వరంగల్ విమానాశ్రయం సిద్ధం చేయాలని కోరిన ముఖ్యమంత్రి
- కాకతీయ సంస్కృతి ఉట్టిపడేలా వరంగల్ ఎయిర్‌పోర్ట్ డిజైన్ ఉండాలని సూచన
- వేగంగా భూసేకరణ పూర్తి చేయడంపై తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందించిన కేంద్రం



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** అభివృద్ధిని రాజకీయాలతో ముడిపెట్టకూడదని, రాజకీయాలు కేవలం ఎన్నికల సమయానికే పరిమితం కావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏర్పాటుచేయనున్న వరంగల్ (మామునూరు), ఆదిలాబాద్ విమానాశ్రయాలను అంతర్జాతీయ..

▸▸2

## ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ

- పోలండ్ మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు



- ఉక్రెయిన్‌పై అణుదాడిని ప్రధాని మోదీ నివారించారన్న పోలండ్ మంత్రి
- రష్యాతో భారత్‌కు ఉన్న సంబంధాలే ఇందుకు కారణమని వ్యాఖ్య
- మోదీ చెప్పే మాటలను పుతిన్ శ్రద్ధగా వింటారని వ్యాఖ్య
- 2022 చివర్లో అణుయుద్ధ భయాలు పెరిగిన వేళ ఈ పరిణామం

2

## హర్మూజ్ జలసంధిపై ట్రంప్ యూటర్న్

- 20 శాతం టోల్ ప్రతిపాదన వెనక్కి!



- హర్మూజ్ జలసంధిలో కార్గోపై 20 శాతం సుంకం ప్రతిపాదనను ఉపసంహరించుకున్న ట్రంప్
- సుంకానికి బదులుగా గల్ఫ్ దేశాలతో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకుంటామని వెల్లడి
- ఈ ఒప్పందాల వల్ల అమెరికాలో లక్షల ఉద్యోగాలు వస్తాయని ట్రంప్ ప్రకటన
- ఒక్కరోజు ముందే హర్మూజ్ భద్రతకు తాము డబ్బు వసూలు చేస్తామని ట్రంప్ ప్రకటన
- ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న పరిణామం

2

## ఊరూరా తిరిగి బీఆర్ఎస్ కుట్రలను ప్రజలకు తెలియజేస్తాం : పొన్నం ప్రభాకర్

- కాళేశ్వరం కుంగిపోవడానికి బీఆర్ఎస్ కారణమన్న పొన్నం
- మేడిగడ్డ, కన్నెపల్లి విషయంలో రాజకీయం చేస్తున్నారని విమర్శ
- ఎల్‌నినోను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తరపున సూచనలు చేస్తున్నామని వెల్లడి

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు సంక్షోభం, రాష్ట్రంలో నెలకొన్న సాగునీటి సమస్యలపై బీఆర్ఎస్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి విరుచుకుపడ్డారు. నిన్న బీఆర్ఎస్ శ్రేణులు రక్తం ప్యాకెట్లతో సీఎం రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్తం ప్యాకెట్లతో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందే కాళేశ్వరం కుంగిపోయిందని, దీనికి బీఆర్ఎస్ కారణమని ఆరోపించారు. ప్రతి గ్రామానికి వెళ్లి బీఆర్ఎస్ చేసిన కుట్రలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. ఎన్డీఎస్ఏ తుది నివేదిక ఇచ్చి కాళేశ్వరంలో నీటిని నింపమని చెబితే వెంటనే నింపుతామని చెప్పారు. ఇంజనీర్ల సలహాలను పాటిస్తామని తెలిపారు. ఎన్డీఎస్ఏ సూచనల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. కరవును దృష్టిలో పెట్టుకొని ప్రజలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే మేడిగడ్డ, కన్నెపల్లి విషయంలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఈ ఏడాది వర్షాలు తక్కువ పడతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. ఎల్‌నినోను ఎదుర్కోవడానికి ప్రభుత్వం తరపున సూచనలు చేస్తున్నామని తెలిపారు. కరవును దృష్టిలో పెట్టుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీలుగా అంతర్గత సమస్యలు ఉన్నా కలిసి ఎదుర్కోవాలని, బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సలహాలు ఇవ్వాలని కోరారు.



## కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు కనపడట్లేదా?

- బండి సంజయ్

ఒవైసీ కాలేజీ చెరువులో లేదని నమ్మించే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తోందన్న బండి సంజయ్

ఓటు బ్యాంకు రాజకీయాలకు అనుగుణంగా ఎఫ్‌టీఎల్ పరిధిని మారుస్తోందని విమర్శ

నచ్చని వారిని టార్గెట్ చేసుకుని దాడులు చేయడం సరికాదని హితవు



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** ప్రపంచమంతా చూస్తున్నా.. ఒవైసీ కళాశాల చెరువులో లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా నమ్మించే ప్రయత్నం చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. నిరుపేదల ఇళ్లను కూల్చడానికి ఉన్న ఉత్సాహం, అందరికీ కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్న ఈ భారీ ఆక్రమణలపై ఎందుకు చూపించడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు నిజంగానే కంటిచూపు సమస్య ఉందా? లేక ఎంఐఎంతో ఉన్న రాజకీయ బంధం వల్ల ఆ సంకల్పం లోపించిందా? అంటూ ఎద్దేవా చేశారు...

2

## "పర్యాటక గుమ్మం" ఖమ్మం, కొత్త శోభతో 'హరిత భవన్'

- రూ.40 కోట్లతో నిర్మాణం
- మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ
- సచివాలయంలో మంత్రి సమీక్ష
- మంత్రి జూపల్లికి లేఖ రాసిన తుమ్మల
- నిధులు వెంటనే మంజూరుకు విజ్ఞప్తి

13



## వరంగల్ విమానాశ్రయ నిర్మాణానికి కౌంట్‌డౌన్.. కేంద్ర మంత్రి కీలక అప్డేట్..!




**వరంగల్ నేటి శుభోదయ :** వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. తెలంగాణలో విమానయాన మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. వరంగల్ విమానాశ్రయం రాష్ట్ర అభివృద్ధికి కీలకంగా మారుతుందని, ఈ ప్రాజెక్టు వేగంగా ముందుకు సాగేలా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు

2

## మీనాక్షి నటరాజన్‌కు కడియం శ్రీహరిపై కొండా సురేఖ ఫిర్యాదు



- కొండా సురేఖ, కడియం శ్రీహరి మధ్య వివాదం
- శ్రీహరి తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారన్న సురేఖ
- సంయమనం పాటించాలన్న మీనాక్షి నటరాజన్

2

## తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు

ఏబీ వెంకటేశ్వరరావు వాంగ్మూలాన్ని నమోదు చేసిన సిట్



- ఏబీ వెంకటేశ్వరరావు కాల్ రికార్డింగ్స్ ను నిందితులు సేకరించినట్టు గుర్తించిన సిట్
- సాక్షిగా వాంగ్మూలాన్ని నమోదు చేసిన పోలీసులు
- కేసు దర్యాప్తు ముగింపునకు చేరుకున్నట్టు సమాచారం

2

# ఏసీబీ వలలో హెచ్ఎండీఏ ఉన్నతాధికారి..

## - బయటపడ్డ కోట్ల ఆస్తులు



**మొదటిపేజీ తరువాయి..** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) చీఫ్ ఇంజనీర్ బి. రవీందర్‌పై తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కేసు నమోదు చేశారు. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల నేపథ్యంలో మంగళవారం ఏకకాలంలో పలుచోట్ల సోదాలు నిర్వహించిన అధికారులు, రికార్డుల ప్రకారం సుమారు రూ.9.24 కోట్ల విలువైన అక్రమాస్తులను గుర్తించారు. ఏసీబీ వెల్లడించిన వివరాల ప్రకారం, అవినీతి నిరోధక చట్టం 1988 (2018 సవరణ)లోని సెక్షన్ 13(1)(బీ), 13(2) కింద రవీందర్‌పై కేసు నమోదైంది. ఆయన నివాసం, కార్యాలయంతో పాటు బంధువులు, బినామీలకు సంబంధించిన మరో తొమ్మిది ప్రాంతాల్లో అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా స్థిరాస్తులు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. వీటిలో కొండకల్, కిష్టాపూర్, పసమాముల గ్రామాల్లో రూ.38.89 లక్షల విలువైన ఐదు ఓపెన్ ప్లాట్లు, నార్సింగి, నానక్‌రాంగూడలో రూ.2.07 కోట్ల విలువైన నాలుగు ఫ్లాట్లు, కొండాపూర్ మసీద్ బండలో రూ.3 కోట్ల విలువైన జీ+4 భవనం, మోకిలలో రూ.1.33 కోట్ల విలువైన సెమీ–ఫినిష్డ్ విల్లా ఉన్నాయి. ఈ ఆస్తుల మార్కెట్ విలువ పత్రాల్లో చూపిన దానికంటే చాలా రెట్లు అధికంగా ఉంటుందని ఏసీబీ అంచనా వేస్తోంది. వీటితో పాటు రూ.3.82 లక్షల నగదు, బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.45.06 లక్షలు, రూ.36.7 లక్షల విలువైన 1.44 కిలోల బంగారు ఆభరణాలు, 12.5 కిలోల వెండి వస్తువులు, నాలుగు వాహనాలు, ఇతర గృహోపకరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రవీందర్‌ను అరెస్ట్ చేసి హైదరాబాద్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని, మరిన్ని ఆస్తుల వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు వెల్లడించారు.

# ఏసీబీ వలలో అవినీతి తిమింగలం..

**మొదటిపేజీ తరువాయి..** పెద్దపల్లి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం జరిపిన దాడిలో ఓ అవినీతి అధికారి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా (ఏఈ) పనిచేస్తున్న కల్లేపల్లి సతీశ్ కుమార్, ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. పెద్దపల్లి పట్టణంలోని తెనుగువాడ, కునారం రోడ్డులో ఉన్న హిందూ శ్మశాన వాటికల అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్‌కు రావాల్సిన రూ.12.28 లక్షల తుది బిల్లును ప్రాసెస్ చేసి, మంజూరు కోసం పంపడానికి సతీశ్ కుమార్ ఈ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. బాధితుడి నుంచి అందిన ఫిర్యాదు మేరకు, కరీంనగర్ ఏసీబీ యూనిట్ అధికారులు పక్కా ప్రణాళికతో సతీశ్ కుమార్ నివాసంలో అతడు లంచం స్వీకరిస్తుండగా పట్టుకున్నారు. లంచం తీసుకుంటున్న సమయంలో పట్టుకున్న అనంతరం, ఏసీబీ అధికారులు సతీశ్ కుమార్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో లెక్కల్లో చూపని రూ.32,31,900 నగదు లభించడంతో అధికారులు సైతం విస్మయానికి గురయ్యారు. లంచం సొమ్ముతో పాటు ఈ నగదును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సతీశ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నామని, కరీంనగర్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపరుస్తామని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే, టోల్ ఫ్రీ నంబర్ 1064 ద్వారా తమకు సమాచారం ఇవ్వాలని ఏసీబీ ప్రజలను కోరింది. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేసింది.

# ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ

## - పోలండ్ మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు



**మొదటిపేజీ తరువాయి..** ఉక్రెయిన్–రష్యా యుద్ధంలో అణ్వస్త్రాల ప్రయోగం జరగకుండా నివారించడంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషించారని పోలండ్ డిప్యూటీ విదేశాంగ మంత్రి వ్లాడిస్లావ్ టియోఫిల్ బార్టోస్జెస్కీ ప్రశంసించారు. 2022 చివరి నాటికి ఉక్రెయిన్‌పై అణుదాడికి రష్యా సిద్ధమవుతోందన్న ఆందోళనలు వ్యక్తమైన తరుణంలో, ప్రధాని మోదీ జోక్యం చేసుకుని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఒప్పించగలిగారని ఆయన వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ప్రధాని మోదీ అంతర్జాతీయ స్థాయిలో విశేష గౌరవం పొందిన గొప్ప రాజనీతిజ్ఞుడు. భారత్‌కు రష్యాతో చారిత్రక, సుదీర్ఘ సంబంధాలు ఉన్నాయి. అందుకే మోదీ మాటలను పుతిన్ అత్యంత శ్రద్ధతో వింటారు" అని పేర్కొన్నారు. రష్యాపై ప్రభావం చూపగలిగే అతికొద్ది మంది ప్రపంచ నేతల్లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు మోదీ కూడా ఒకరని బార్టోస్జెస్కీ వివరించారు. 2022 ద్వితీయార్ధంలో ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చినప్పుడు, రష్యా అణ్వస్త్రాలను ప్రయోగించవచ్చన్న భయాందోళనలు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్నాయి. అయితే అప్పట్లో పెను ప్రమాదం తప్పడం వెనుక మోదీ దౌత్యం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మొదట్లో రష్యా నుంచి భారత్ రాయితీపై చమురు కొనుగోలు చేయడాన్ని పోలండ్ విమర్శించినప్పటికీ, ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయని, ఒకరి ఆర్థిక, వ్యూహాత్మక అవసరాలను మరొకరు గౌరవిస్తున్నామని ఆయన తెలిపారు. ఉక్రెయిన్ సంక్షోభం విషయంలో భారత్ మొదటి నుంచి తటస్థ వైఖరిని అనుసరిస్తోంది. కేవలం దౌత్యపరమైన చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలని సూచిస్తోంది. అటు రష్యాతో ఆర్థిక సంబంధాలను కొనసాగిస్తూనే, ఇటు శాంతి స్థాపన కోసం పిలుపునిస్తోంది. ఈ క్రమంలో, ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తున్న నాటో సభ్యదేశం పోలండ్ నుంచి మోదీ పాత్రపై ఈ స్థాయిలో ప్రశంసలు రావడం అంతర్జాతీయంగా భారత్ దౌత్య ప్రాముఖ్యతను చాటుతోంది.

# హర్మూజ్ జలసంధిపై ట్రంప్ యూటర్న్

## - 20 శాతం టోల్ ప్రతిపాదన వెనక్కి!

**మొదటిపేజీ తరువాయి..** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హర్మూజ్ జలసంధి మీదుగా రవాణా అయ్యే సరుకులపై 20 శాతం సుంకం (టోల్) విధించాలన్న తన ప్రతిపాదనను ఆయన విరమించుకున్నారు. ఈ సుంకానికి బదులుగా గల్ఫ్ దేశాలతో భారీస్థాయిలో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రతిపాదించిన కేవలం 24 గంటల వ్యవధిలోనే ట్రంప్ తన నిర్ణయాన్ని మార్చుకోవడం గమనార్హం. మంగళవారం సోషల్ మీడియా వేదికగా ట్రంప్ ఈ వివరాలను వెల్లడించారు. "మధ్యప్రాచ్య దేశాల నేతలతో జరిపిన ఫలవంతమైన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఒప్పందాలను భారీ డీల్స్‌గా అభివర్ణించిన ఆయన, ఇవి ఇరుపక్షాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. ఈ ఒప్పందాల ద్వారా అమెరికాలో మరిన్ని కర్మాగారాలు, తయారీ ప్లాంట్లు ఏర్పాటవుతాయని, తద్వారా అధిక వేతనాలతో కూడిన లక్షలాది ఉద్యోగాలు సృష్టించబడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిజానికి సోమవారం నాడే ట్రంప్ ఈ సుంకం విధింపు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. హర్మూజ్ జలసంధికి అమెరికా సంరక్షకుడిగా వ్యవహరిస్తుందని, ఈ కీలక మార్గంలో భద్రత కల్పించేందుకు అయ్యే వ్యయాన్ని తిరిగి రాబట్టేందుకే ఈ సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇరాన్‌తో తీవ్ర ఉద్రిక్తతల నెలకొన్న నేపథ్యంలో, ప్రపంచ చమురు రవాణాలో ఐదో వంతు వాటా కలిగిన ఈ జలసంధి భద్రత కోసం ఇటువంటి చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ సుంకం ప్రతిపాదనపై గల్ఫ్ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. దీనివల్ల అంతర్జాతీయ వాణిజ్యం, ఇంధన విపణిపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయా దేశాలు భావించాయి. మరోవైపు, ఈ జలసంధిపై అమెరికా ఆధిపత్యాన్ని సహించేది లేదని ఇరాన్ హెచ్చరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో ట్రంప్ తన నిర్ణయాన్ని సమీక్షించుకుని, సుంకం విధింపు కంటే ఆర్థిక దౌత్యానికే మొగ్గు చూపారు.

# అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదు : రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..** ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు వరంగల్ కేంద్రంగా ఉంటుందని, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌తో పాటు ఇతర పరిశ్రమల రాకతో నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నందున విమానాశ్రయం ఎంతో కీలకమని ముఖ్యమంత్రి... కేంద్రమంత్రికి వివరించారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయినందున వెంటనే టెండర్లు పిలిచి, 2028 జూన్ 2 నాటికి పనులన్నీ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్‌లో రక్షణ శాఖ ఆధీనంలోని ఎయిర్‌పోర్ట్‌తో పాటు పౌర విమానాశ్రయాన్ని కూడా నిర్మించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ రెండు విమానాశ్రయాల్లోనూ విమాన శిక్షణా సంస్థలను (FTO) ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. హుస్సేన్ సాగర్ నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు సీప్లేన్‌లు నడిపే అంశాన్ని పరిశీలించాలని కోరగా, దీనిపై తగిన ప్రతిపాదనలు అందజేయాలని కేంద్రమంత్రి సూచించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేశంలోని ఏ రాష్ట్రం చేయనంత వేగంగా తెలంగాణ ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను పూర్తి చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు.

**వరంగల్ కీలకం**

ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలతో పాటు నల్గొండకు వరంగల్ కేంద్ర బిందువుగా ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. రైలు, రోడ్డు మార్గాలతో మెరుగైన అనుసంధానం ఉండటంతో పాటు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ వంటి పరిశ్రమలతో ఈ నగరం మరింత కీలకంగా మారుతుందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్‌ను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేదని, రాజకీయాలను కేవలం ఎన్నికలకే పరిమితం చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. వివిధ అంశాల్లో కేంద్ర ప్రభుత్వం తమకు సహకరిస్తోందని, ఏవైనా సమస్యలు ఉంటే కేంద్ర మంత్రులను కలిసి చర్చిస్తున్నామని తెలిపారు. ఏదైనా సమాచార లోపం ఉంటే దానిని పరస్పరం మార్చుకోవడం ద్వారా అధిగమిస్తున్నామని ఆయన వివరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్లు కనపడట్లేదా?

## : బండి సంజయ్

**మొదటిపేజీ తరువాయి..** ప్రపంచమంతా చూస్తున్నా.. ఒవైసీ కళాశాల చెరువులో లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా నమ్మించే ప్రయత్నం చేస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజమెత్తారు. నిరుపేదల ఇళ్లను కూల్చడానికి ఉన్న ఉత్సాహం, అందరికీ కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్న ఈ భారీ ఆక్రమణలపై ఎందుకు చూపించడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు నిజంగానే కంటిచూపు సమస్య ఉందా? లేక ఎంఐఎంతో ఉన్న రాజకీయ బంధం వల్ల ఆ సంకల్పం లోపించిందా? అంటూ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకుల కంటి జబ్బును నయం చేసేందుకు బీజేపీ కార్యకర్తలంతా కలిసి ఉచిత నేత్ర పరీక్ష శిబిరాలు నిర్వహించాలని బండి సంజయ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కళ్లు పరీక్షించాక కూడా అక్కడ చెరువు ఆక్రమణ కనిపించకపోతే, అది కంటి లోపం కాదని, కచ్చితంగా రాజకీయ లోపమేనని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ అవసరాలకు, ఓటు బ్యాంకు రాజకీయాలకు అనుగుణంగా ఎఫ్‌టీఎల్ పరిధి గీతలను ఇష్టమొచ్చినట్లు మారుస్తోందనే అనుమానాలు ఇప్పుడు ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్నాయన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని కాగితాల మీద చెప్పే ప్రభుత్వం... ఆచరణలో మాత్రం పేదలకు ఒక న్యాయం, అధికార పక్షానికి దగ్గరగా ఉండే ఎంఐఎం లీడర్లకు మరో న్యాయం చేస్తోందని దుయ్యబట్టారు. నచ్చిన వారిని వదిలేసి, నచ్చని వారిపై ఎంపిక చేసుకుని మరీ దాడులు చేయడం సరికాదని హితవు పలికారు. చెరువుల సంరక్షణ విషయంలో ప్రభుత్వం ఈ ద్వంద్వ వైఖరిని పక్కనబెట్టాలని డిమాండ్ చేశారు.

# మీనాక్షి నటరాజన్‌కు కడియం శ్రీహరిపై కొండా సురేఖ ఫిర్యాదు

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య నెలకొన్న వివాదం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ వద్దకు చేరింది. మీనాక్షి నటరాజన్‌తో మంత్రి కొండా సురేఖ భేటీ అయి కడియం శ్రీహరిపై ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని, అనవసర వివాదాల్లోకి లాగుతున్నారని మీనాక్షి దృష్టికి తీసుకెళ్లారు. ఇద్దరి మధ్య నెలకొన్న వివాదానికి సంబంధించిన అన్ని అంశాలను వివరించారు. సురేఖ వివరించిన అంశాలను ఓపికగా విన్న మీనాక్షి నటరాజన్ సంయమనం పాటించాలని సూచించారు. చిన్నచిన్న విషయాలను పెద్దగా పట్టించుకోవద్దని సలహా ఇచ్చారు. ఈ వివాదంపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి కడియంపై సురేఖ ఫిర్యాదు చేశారు.

# తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు..

## ఏబీ వెంకటేశ్వరరావు వాంగ్మూలాన్ని నమోదు చేసిన సిట్

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ రాజకీయాలను షేక్ చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దర్యాప్తు మరింత ఆసక్తికరంగా మారింది. తాజాగా ఈ కేసులో ఏపీ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. 2023లో వెంకటేశ్వరరావు కాల్ డేటా రికార్డింగ్స్ ను నిందితులు సేకరించినట్లు సిట్ గుర్తించింది. దీంతో, సాక్షిగా ఆయన వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారు. గత ఐదున్నర నెలలుగా అహర్నిశలు సాగిన దర్యాప్తులో సిట్ సంచలన నిజాలను వెలుగులోకి తెచ్చింది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతో పాటు పలువురు పోలీసు మాజీ అధికారులు, రాజకీయ నేతలపై పక్కా సాక్ష్యాలతో తుది చార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు సిట్ కసరత్తు ముమ్మరం చేసింది. ఈ కేసు నిందితుల జాబితాలో ముగ్గురు బీఆర్ఎస్ ముఖ్యుల్ని చేర్చినట్లు గతంలో ప్రచారం జరిగింది. పక్క రాష్ట్రానికి చెందిన బ్యూరోక్రాట్‌ను సిట్ విచారించడం ఇదే మొదటిసారి. ఈ కేసు దర్యాప్తు ముగింపునకు చేరుకుంటున్నట్లు సమాచారం. అనుబంధ అభియోగ పత్రం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# వరంగల్ విమానాశ్రయ నిర్మాణానికి కౌంట్‌డౌన్..

## కేంద్ర మంత్రి కీలక అప్డేట్..!

**మొదటిపేజీ తరువాయి..**

**2028 నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యం:**

వరంగల్ విమానాశ్రయం నిర్మాణాన్ని 2028 జూన్ 2 నాటికి పూర్తి చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తే నిర్ణీత గడువులో ప్రాజెక్టును పూర్తి చేయడం సాధ్యమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దీనివల్ల ఉత్తర తెలంగాణ ప్రాంతానికి మెరుగైన వైమానిక రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

**తెలంగాణలో మరిన్ని విమానాశ్రయాలకు ప్రాధాన్యం:**

తెలంగాణలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని విమానాశ్రయాల ఏర్పాటుపై కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో విమాన ప్రయాణాల డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో కొత్త విమానాశ్రయాల అభివృద్ధి అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఆదిలాబాద్ విమానాశ్రయంపై కూడా పరిశీలన:**

ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటును కూడా కేంద్రం పరిశీలిస్తున్నట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. అయితే అక్కడ రక్షణశాఖకు సంబంధించిన భూముల అంశం పరిష్కారమైన తర్వాత తదుపరి నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. అన్ని అనుమతులు పూర్తైన వెంటనే ప్రాజెక్టుపై ముందడుగు వేస్తామని పేర్కొన్నారు.

**పూర్తి సహకారం అందిస్తామని హామీ:**

వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధికి కేంద్ర పౌర విమానయాన శాఖ నుంచి పూర్తి మద్దతు ఉంటుందని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ రెండు ప్రాజెక్టులు అమలులోకి వస్తే ప్రాంతీయ అభివృద్ధితో పాటు పెట్టుబడులు, పర్యాటకం, ఉపాధి అవకాశాలు కూడా గణనీయంగా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

# అత్యాధునిక POEM చికిత్సతో అకాలేషియా కార్డియా బాధితులకు ఉపశమనం - అపోలో ఆస్పత్రి సికింద్రాబాద్లో విజయవంతంగా చికిత్స



**హైదరాబాద్, నేటి శుభోదయ :** ఆహార నాళం (ఈసోఫాగస్) కదలికలను నియంత్రించే నరాలు సక్రమంగా పనిచేయకపోవడంతో ఏర్పడే అరుదైన వ్యాధి అకాలేషియా కార్డియాతో బాధపడుతున్న రోగులకు అపోలో ఆస్పత్రి సికింద్రాబాద్ వైద్యులు కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ వేణు గొంగాటి అత్యాధునిక 'పెర్ ఓరల్ ఎండోస్కోపిక్ మయోటమీ' (POEM) విధానంతో విజయవంతంగా చికిత్స అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ కోవిడ్ అనంతర కాలంలో అకాలేషియా కార్డియా కేసులు పెరుగుతున్నాయని, మింగడంలో ఇబ్బంది, ఛాతినొప్పి, తిన్న ఆహారం తిరిగి నోటికి రావడం, బరువు తగ్గడం, దీర్ఘకాలిక జీర్ణ సమస్యలు వంటి లక్షణాలతో రోగులు వస్తున్నారని కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ వేణు గొంగాటి తెలిపారు.డాక్టర్ వేణు గొంగాటి మాట్లాడుతూ వరంగల్కు చెందిన విజయలక్ష్మి (37) దాదాపు పదేళ్లుగా మింగడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఐదేళ్ల క్రితం న్యూమాటిక్ డైలటేషన్ చేయించుకున్నప్పటికీ ఉపశమనం లభించలేదన్నారు. తాజాగా POEM విధానంతో చికిత్స అందించగా ఆమెకు గణనీయమైన ఉపశమనం కలిగి ప్రస్తుతం కోలుకుంటున్నారని వెల్లడించారు.డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ కరీంనగర్కు చెందిన రవీందర్ (50) అకాలేషియా కార్డియాతో పాటు కార్డియోమయోపతి, కేవలం 30 శాతం ఈజెక్షన్ ఫ్రాక్షన్ (EF)తో బాధపడుతున్నారని చెప్పారు. డ్యూయల్ యాంటీ ప్లేట్లెట్ మందులు వాడుతున్నందున సంప్రదాయ శస్త్రచికిత్సకు అధిక ప్రమాదం ఉండటంతో POEM విధానాన్ని ఎంపిక చేసి విజయవంతంగా చికిత్స అందించామని తెలిపారు.సాంప్రదాయంగా అకాలేషియా కార్డియా చికిత్సకు శస్త్రచికిత్సే ప్రధాన మార్గమని, అయితే POEM విధానం ద్వారా ఎలాంటి బాహ్య కోతలు లేకుండానే ఎండోస్కోప్ సహాయంతో చికిత్స చేయవచ్చని వైద్యులు వివరించారు. ఈ విధానంతో రోగులు మరుసటి రోజే ఇంటికి వెళ్లే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.అకాలేషియా కార్డియాను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని డాక్టర్ భాస్కర్, డాక్టర్ వేణు గొంగాటి తెలిపారు. ఆధునిక ఎండోస్కోపిక్ చికిత్సలు జీర్ణాశయ సంబంధిత క్లిష్ట వ్యాధుల నిర్వహణలో కొత్త మార్గాలను తెరుస్తున్నాయని పేర్కొన్నారు.డాక్టర్ భాస్కర్, డాక్టర్ వేణు గొంగాటి మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతికత, నిపుణుల బృందంతో ప్రపంచ స్థాయి గ్యాస్ట్రోఎంటరాలజీ సేవలను అందించేందుకు అపోలో ఆస్పత్రులు కట్టుబడి ఉన్నాయని, POEM వంటి మినిమల్లీ ఇన్వేసివ్ విధానాల ద్వారా రోగులకు వేగవంతమైన కోలిక, తక్కువ ఆస్పత్రి వసతి, మెరుగైన ఫలితాలు అందిస్తున్నామని తెలిపారు.

# వాన దేవుడా ఇదేమి పరీక్ష

## నెర్రెలు వారిన పొలాలు, కన్నీరు మున్నీరవుతున్న రైతన్న







**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఆకాశం వైపు ఆశగా చూసి, ఒక్క వాన చినుకు పడగానే సంబరపడిపోయి పెట్టుబడులు పెట్టిన రైతన్నకు వరుణ దేవుడు మళ్లీ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. ఒక వైపు వర్షం పడగానే ఎంతో ఆశతో పొలం దున్ని, నాట్లు వేసిన రైతులకు.. ఆ తర్వాత పట్టుమని పది రోజులు కూడా తిరక్కుండానే చుక్క నీరు లేక పంట ఎండిపోతున్న పరిస్థితి దాపురించింది.ఎండిపోతున్న నాట్లు – బీటలు వారిన భూములుతొలకరి పలకరింపుతో వ్యవసాయ పనులు ప్రారంభించిన రైతులకు ప్రస్తుత వాతావరణం శాపంగా మారింది. వాన పడగానే హడావిడిగా నాట్లు వేసినప్పటికీ, ఆ తర్వాత వర్షాలు ముఖం చాటేయడంతో వరి నాట్లు వేసిన పొలం భూములు ఎండిపోయాయి. పచ్చగా కళకళలాడాల్సిన వరి పొలాలు.. నీరు లేక తెల్లబడిపోతున్నాయి. భూమి పూర్తిగా ఎండకు గురై నెర్రెలు (బీటలు) వారిపోవడం చూసి రైతులు గుండెలు బాదుకుంటున్నారు."పెట్టుబడి కోసం అప్పులు తెచ్చి ఎంతో ఆశతో నాట్లు వేశాం. తీరా చూస్తే వానలు పడక పొలం అంతా పగుళ్లు ఇచ్చింది. ఇప్పుడే ఇలా ఉంటే ముమ్ముందు ఈ పంట చేతికి వస్తుందనే నమ్మకం లేదు" అని ఒక స్థానిక రైతు ఆవేదన వ్యక్తం చేశారు.పెట్టుబడులు మట్టి పాలేనా?దుక్కులు దున్నడం, విత్తనాలు, నారుమళ్లు, కూలీల ఖర్చులు.. ఇలా ఎకరాకు వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులకు ఇప్పుడు ఆ పెట్టుబడి కూడా తిరిగి వస్తుందా లేదా అన్న భయం పట్టుకుంది. బోర్ల కింద నీటి సదుపాయం లేని మెట్ట ప్రాంత రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. ఆకాశం నుండి ఎప్పుడు వర్షం పడుతుందా అని ప్రతిరోజూ మేఘాల వైపు ఆశగా ఎదురుచూడటం రైతుల వంతయింది.ప్రభుత్వం ఆదుకోవాలి: ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి ప్రత్యామ్నాయ నీటి వనరులు కల్పించాలని, లేదా వర్షభావ పరిస్థితుల వల్ల నష్టపోతున్న రైతులకు ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం లేదా ఇన్పుట్ సబ్సిడీ అందించి ఆదుకోవాలని రైతాంగ సంఘాలు మరియు స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ అవగాహన సదస్సు





**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని న్యావనంది గ్రామంలో నేడు జిల్లా ఉద్యాన & పట్టుపరిశ్రమ శాఖ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమ శాఖ అధికారి ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. వ్యవసాయంలో పంటల వైవిధ్యీకరణకు ఆయిల్ పామ్ సాగు ఒక మంచి ప్రత్యామ్నాయమని, ప్రభుత్వ ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకుని అధిక ఆదాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టుర్శ్రమ శాఖా అధికారి శ్రీ శ్రీనివాస్ గారు, హార్టికల్చర్ ఆఫీసర్ జిట్టా రోహిత్ గారు, మండల వ్యవసాయ అధికారి (MAO) నర్సయ్య గారు,MRO గారు, సంబంధిత ఉద్యాన విస్తరణ అధికారి విద్యాసాగర్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రణతి,నిఖిల్, గ్రామ సర్పంచ్ దీపా నరేందర్ గారు మరియు ప్రీయూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు గారు పాల్గొన్నారు.సదస్సులో ఆయిల్ పామ్ పంట సాగు విధానం, భూసిద్ధం, నాటే విధానం, ఎరువుల యాజమాన్యం, నీటి నిర్వహణ, చీడపీడలు మరియు వ్యాధుల నివారణ, ప్రభుత్వ పథకాల ద్వారా లభించే సబ్సిడీలు, కంపెనీ ద్వారా అందించబడే సాంకేతిక సహాయం మరియు మార్కెటింగ్ సౌకర్యాలపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన&పట్టు పరిశ్రమ శాఖ గారు మాట్లాడుతూ, సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు రైతులకు స్థిరమైన ఆదాయాన్ని అందించే లాభదాయకమైన పంట అని తెలిపారు. ఆసక్తి గల రైతులు ఉద్యానశాఖను సంప్రదించి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. పంట సాగు చేసి అదర్శంగా నిలుస్తున్న రైతులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# ఖమ్మం గొల్లగూడెం గోశాలకు దాణా వితరణ



**ఖమ్మం, నేటి శుభోదయ :** శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక నగర పెద్దలు, దాల్ మిల్ యజమానులు, ఛాంబర్ వ్యాపారులు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, గోభక్తులు, మిత్రులు, సేవా సమితి సభ్యుల సహకారంతో రూ.70,000 వేల విలువ కలిగిన తవుడు, గో దాణాకు సంబందించిన చున్నీ, బెల్లం, పచ్చిగడ్డి ను గొల్లగూడెం ఓం శ్రీకృష్ణ గోశాల వారికి, రూ.57,000/–, టేకులపల్లి గోశాలకు రూ.10,000/– , 3వ పట్టణములోని వివిధ గోశాలల వారికి రూ. 3,000/–ల విలువ గలిగిన పచ్చిగడ్డిని దాతల పక్షనా వితరణ చేశారు. ఈ అమావాస్య నాడు గో దాణా కు ధన – వస్తు రూపేణా సహకరించిన యావన్మంది దాతలకు, వారి కుటుంబ సభ్యులకు నడిచే ప్రత్యక్ష దైవం అయిన శ్రీగోమాతల అనుగ్రహం, ఆశిస్సులు కలుగవలెనని ఆయా గోశాలల యజమాన్యముల గోపూజలు చేసి కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు. ఈ గో సేవా కార్యక్రమం లో కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, పులిపాటి సంపత్, వంగవీటి నవీన్, కందిబండ రమేష్, సుంకర యల్లారావు, కటకం శ్రీను, బుర్రి చంద్రయ్య, మిట్టపల్లి ప్రభాకర్ రావు, కారంశెట్టి నాగేశ్వరావు, చల్లా రమేష్, పాయల నాగేశ్వర రావు, పర్వత నరేందర్, గీతా రాజు, మోతుకూరి భద్రయ్య, రవి, దొంగరి శివ కృష్ణ లతో పాటు దాతలు, యజమానులు గోసేవలో పాల్గోన్నారు.

# గృహ జ్యోతి లబ్ధిదారుల గోడు..

## ఎడిట్ అవకాశం ఎప్పుడు?




**వికారాబాద్, నేటి శుభోదయ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న గృహ జ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నప్పటికీ, ఆన్లైన్ దరఖాస్తుల్లో జరిగిన సాంకేతిక తప్పిదాల కారణంగా అనేక మంది అర్హులైన కుటుంబాలు ఇప్పటికీ పథకం ప్రయోజనాలకు దూరంగా ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పథకం ప్రారంభమై రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నా, దరఖాస్తుల్లో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకునేందుకు ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ఎడిట్ అవకాశాన్ని కల్పించకపోవడం పట్ల లబ్ధిదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆన్లైన్ ప్రక్రియపై పూర్తి అవగాహన లేకపోవడం, సాంకేతిక సమస్యలు, వివరాల నమోదు సమయంలో జరిగిన పొరపాట్ల వల్ల అనేక మంది దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని చెబుతున్నారు.ఇటీవల కొత్తగా రేషన్ కార్డులు పొందిన కుటుంబాలు కూడా గృహ జ్యోతి పథకం వర్తింపుపై ఆశగా ఎదురుచూస్తున్నాయి. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఉచిత విద్యుత్ పథకం అందకపోవడంతో పలువురు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యలపై మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదిస్తే సరైన సమాధానం ఇవ్వకుండా హేళనగా మాట్లాడుతున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఆన్లైన్ దరఖాస్తుల్లో జరిగిన తప్పులను సరిచేసుకునేందుకు ప్రత్యేక ఎడిట్ అవకాశాన్ని కల్పించాలని, కొత్త రేషన్ కార్డు దారులను కూడా పథకంలో చేర్చాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ జ్యోతి పథకం ప్రయోజనాలు చేరేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎంపీ వద్దిరాజును సన్మానించిన జేన్నాయికోడే సోదరులు



**హైదరాబాద్, నేటి శుభోదయ :** రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా, పార్లమెంటరీ పార్టీ లీడర్ గా నియమితులైన వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ నాయకులు జేన్నాయికోడే జగన్మోహన్,జేన్నాయికోడే శేఖర్,మందుల సుధాకర్,బొమ్మరాతి వేణు తదితరులు శాలువా కప్పి సన్మానించి, మిఠాయి తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం రవిచంద్రను జగన్మోహన్ సన్మానించిన సందర్భంగా శాసన మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మరికల్ పోత సుధీర్ కుమార్,గౌరిశెట్టి వినోద్ తదితరులు ఉన్నారు.

నేటి శుభోదయ
బుధవారం | హైదరాబాద్
15 - 07 - 2026
www.netisubhodaya.com


## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ధర్నా




**నిజామాబాద్, నేటి శుభోదయ :** నిజామాబాద్ నగరంలో మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సుమారు 250 మంది ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ సంఘాలు ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నల్ల కిషన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి డింగరి మధుసూదనాచారి లు మాట్లాడుతూ....పిఆర్సి పెండింగ్,డిఏలు వెంటనే విడుదల చేయాలని,సిపిఎస్ రద్దు చేయాలని మొదలగు డిమాండ్లతో ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తామని,అవసరమైతే సమ్మె కూడా చేస్తామని తెలిపారు.ఈ ధర్నాలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు తపాస్ రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు పాల్గొన్నారు.

## టి.జి. 20 రన్నర్స్‌ను ఘనంగా సన్మానించిన యస్.బి.ఐ.టి




**ఖమ్మం , నేటి శుభోదయ :**
తెలంగాణా లో యువ క్రికెటర్ల నైపుణ్యాల ప్రదర్శనకు గొప్ప వేదికగా నిలిచిన టి.జి.20 క్రీడలలో రన్నర్స్ గా నిలిచిన ఖమ్మం ఏసెస్ ను స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల మంగళవారం ఘనంగా సన్మానించింది. కళాశాల విద్యార్థుల కేరింతల మధ్య ఛైర్మన్ గుండాల కృష్ణ, తెలంగాణా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నందిని విక్రమార్క మల్లు అతిధులుగా పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించి సత్కరించారు. తొలి సీజన్‌లోనే టోర్నీ ఆరంభం నుండే అద్భుత ప్రదర్శనతో ఫైనల్స్‌కు చేరుకున్నారని, రానున్న సీజన్‌లలో తప్పకుండా విజయం సాధించి ఖమ్మం కీర్తిను చాటుతామని గుండాల కృష్ణ ఆశాభావం వ్యక్తం చేసారు. జట్టులోని సభ్యులందరు తమ వంతు పాత్ర పోషించడంతోనే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమైనవని నందిని విక్రమార్క మల్లు అభిప్రాయపడ్డారు. కళాశాల వైస్ చైర్మన్ కే. శ్రీచైతన్య మాట్లాడుతూ కళలు, క్రీడలను ప్రోత్సహించడంలో ఖమ్మం జిల్లా ముందుంటుందని, దానికి నిదర్శనమే నేటి ఈ విజయం అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర స్థాయిలో ఖమ్మం జట్టు నిలవడంతో ఖమ్మం జిల్లా ప్రజల ఆదరాభిమానాలను జట్టు సభ్యులు పొందగలిగారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ జిల్లా జట్టు కెప్టెన్ ఛామా వజ్రేంద్ర మిలింద్, సహేంద్ర విక్రమాదిత్య మల్లులతో పాటు జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జట్టు హెడ్ కోచ్ అభిజీత్ ఛటర్జి, టీమ్ మెంటర్ హరి మోహన్, జట్టు ఫ్రాంచైజ్ ఓనర్ గోపన్న అచ్యుతరావుతో పాటు, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగ అధిపతులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన సన్నిహితులు బొల్లం,ముటుపురి



**హైదరాబాద్, నేటి శుభోదయ :**
రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా, పార్లమెంటరీ పార్టీ లీడర్ గా నియమితులైన వద్దిరాజు రవిచంద్రను మంగళవారం మధ్యాహ్నం సన్నిహిత మిత్రులు బొల్లం లక్ష్మణ్,ముటుపురి అనిల్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## భూసేకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియలను వేగవంతం చేయాలి

### -చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ :**
జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తిప్పనపల్లి గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ సర్వే పనులు, మద్దుకూరు గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ, అనంతరం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూసేకరణ, ఎస్ఐఆర్ ప్రక్రియలను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం, క్రీడలకు అవసరమైన ప్రోత్సాహం అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ముందుగా తిప్పనపల్లి గ్రామంలో కొనసాగుతున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్‌కు సంబంధించిన భూసేకరణ సర్వే పనులను పరిశీలించారు. సర్వే పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తిప్పనపల్లి గ్రామ పరిధిలో మొత్తం 70 ఎకరాల భూమికి సర్వే నిర్వహించాల్సి ఉండగా, ప్రతిరోజూ సుమారు 15 ఎకరాల మేర సర్వే చేపడుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన సర్వేను ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతీ భూ యజమానికి సంబంధించిన వివరాలతో పాటు బోర్లు, సాగులో ఉన్న పంటలు, ఆయిల్ పామ్ తోటలు, ఇతర శాశ్వత ఆస్తుల వివరాలను క్షుణ్ణంగా నమోదు చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.అనంతరం మద్దుకూరు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, డిజిటలైజేషన్, రికార్డుల నిర్వహణను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 65 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని అధికారులు వివరించగా, మిగిలిన ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా డిజిటలైజేషన్ చేపట్టాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు వడ్డిస్తున్న సాంబార్ పలుచగా ఉండటాన్ని గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, యూనిఫాంల పంపిణీపై ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి విద్యార్థి వాలీబాల్, కబడ్డీ వంటి క్రీడల్లో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. పాఠశాలల్లో నాణ్యమైన విద్య, పోషకాహారం, అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.ఈ పర్యటనలో కొత్తగూడెం ఆర్డీవో మధు, చంద్రుగొండ తహసీల్దార్ జగదీశ్వరరావు, ఎంపీడీవో అశోక్, ఇరిగేషన్ శాఖ అధికారులు, సర్వే అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లకారం ట్యాంక్‌బండ్‌లో "క్యాచ్ ది రైన్-సేవ్ ఎవరీ డ్రాప్" అవగాహన




**ఖమ్మం, నేటి శుభోదయ :**
వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "క్యాచ్ ది రైన్ – సేవ్ ఎవరీ డ్రాప్" కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం లకారం ట్యాంక్‌బండ్ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం వాకింగ్‌కు వచ్చిన వాకర్స్, స్థానిక ప్రజలను ఒకచోట సమీకరించి వర్షపు నీటి సంరక్షణ అవసరం, రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ ప్రయోజనాలపై అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించారు. అనంతరం వాకర్స్, నగర పాలక సంస్థ సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించి "ప్రతి వర్షపు చుక్కను ఒడిసిపట్టండి", "ప్రతి ఇంటిలో రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ పిట్ ఏర్పాటు చేద్దాం", "చిన్న పిట్ పెద్ద మార్పు", "నీటిని కాపాడితే జీవితాన్ని కాపాడినట్టే" వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు.ప్రతి ఇంటిలో రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ పిట్ ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాల మట్టం పెరుగుతుందని, నీటి కొరతను నివారించవచ్చని, పట్టణాల్లో నీరు నిలిచే సమస్యలను తగ్గించవచ్చని వివరించారు. అలాగే భావితరాల కోసం నీటి వనరులను సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా , నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఏసిపి ప్రసాద్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్, ఖమ్మం నగర పాలక సంస్థ సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రతి పౌరుడు వర్షపు నీటిని ఒడిసిపట్టి నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని అధికారులు పిలుపునిచ్చారు.

## గిరిజన హక్కుల పోరాట 3వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### -మంగాపురం తండాలో పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం, నేటి శుభోదయ :** రాబోయే రోజుల్లో గిరిజన హక్కుల రక్షణే ధ్యేయంగా, వారి సమస్యల పరిష్కారం కోసం నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర గిరిజన 3వ మహాసభలను జయప్రదం చేయాలని గిరిజన సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి పాల్తియ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి మండల పరిధిలోని మంగాపురం తండా గ్రామంలో ఈ నెల 18, 19 తేదీలలో జరగనున్న మహాసభల గోడపత్రిక (పోస్టర్)ను ఆయన గిరిజన నేతలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పాల్తియ శ్రీనివాసరావు మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్ల నేటికీ గిరిజన తండాలు కనీస వసతులకు దూరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు భూముల సమస్యలు, అటవీ హక్కుల చట్టం సంపూర్ణ అమలు, గిరిజన విద్యార్థుల విద్యా, ఉపాధి అవకాశాల సాధన కోసం ఈ మహాసభల్లో కీలక తీర్మానాలు చేయనున్నట్లు వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సబ్బండ వర్గాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై సుదీర్ఘంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ నెల 18, 19 తేదీల్లో జరిగే ఈ పోరాట మహాసభలకు నేలకొండపల్లి మండల పరిధిలోని గిరిజనులు, యువకులు, హక్కుల పోరాట యోధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గిరిజన సమైక్య మండల నాయకులు భూక్యా రాములు, గుగులోతు వేంకటేశ్వర్లు, భూక్యా అంజయ్య, భూక్యా వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.


## భీమా కార్డులు పంపిణీ కార్యక్రమం విజయవంతం



**ఖమ్మం, నేటి శుభోదయ :**
నమస్తే డే సందర్భంగా వేస్ట్ పికర్స్, సీవర్ క్లీనింగ్ కార్మికులు, సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్లకు పిపిఈ కిట్లు, నమస్తే బీమా కార్డుల పంపిణీ జూలై 14 నమస్తే డే సందర్భంగా ఖమ్మం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో వేస్ట్ పికర్స్, సీవర్ క్లీనింగ్ వర్కర్లు, సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్లకు వ్యక్తిగత రక్షణ పరికరాలు (పిపిఈ కిట్లు) పంపిణీ చేయడంతో పాటు రూ.5 లక్షల "నమస్తే" బీమా పథకం కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు తమ విధులు నిర్వహించే సమయంలో తప్పనిసరిగా పిపిఈ కిట్లను వినియోగిస్తూ వ్యక్తిగత భద్రత, పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఎలాంటి రక్షణ పరికరాలు లేకుండా ప్రమాదకర పనులు చేయరాదని స్పష్టం చేశారు. సీవర్, సెప్టిక్ ట్యాంకుల శుభ్రపరిచే పనుల్లో యథాశక్తి మెకనైజ్డ్ క్లీనింగ్ విధానాన్నే అనుసరిస్తూ, కార్మికులకు భద్రతా ప్రమాణాలపై నిరంతరం శిక్షణా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నమస్తే డే సందర్భంగా కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న భద్రతా చర్యల్లో భాగంగా పిపిఈ కిట్లు పంపిణీ చేయడంతో పాటు రూ.5 లక్షల నమస్తే బీమా పథకం కార్డులను అందజేయడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మానవుడు సృష్టించిన అద్భుతమైన సాధనం కృత్రిమమేధ

### - విజ్ఞాన్ లో కృత్రిమమేధ పై ప్రత్యేక సదస్సు




**ఖమ్మం, నేటి శుభోదయ :** మానవుడు సృష్టించిన అద్భుతమైన సాధనం కృత్రిమమేధ అని పేర్కొంటూ దీనిని సహాయంగా వాడుకుంటూ మానవ సహజ మేధస్సుకు ప్రాధాన్యత ఇవ్వడమే శ్రేయస్కరమని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం ఇల్లందులోని విజ్ఞాన్ విద్యాసంస్థలో 'కృత్రిమమేధ – ప్రయోజనాలు' అనే అంశంపై ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో మానవజీవితాన్ని కృత్రిమమేధ అమితంగా ప్రభావితం చేస్తున్నదని అన్నారు. మనిషిలా ఆలోచించటం, నిర్ణయాలు తీసుకోవడం, పనులుచేయటం వంటి సామర్ధ్యాలను కంప్యూటర్లకు లేదా యంత్రాలకు అప్పగించటమే ఈ సాంకేతికత ముఖ్య ఉద్దేశ్యమని ఆయన స్పష్టంచేశారు. నేడు ప్రతీ రంగంలో కృత్రిమమేధ అడుగుపెట్టిందని, దీనివల్ల మానవాళికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతున్నాయని ఆయన అన్నారు. బ్యాంకింగ్, పరిశ్రమ, వైద్య, రవాణారంగాల్లో రోజువారీ పనులను కృత్రిమమేధ వేగంగా, ఎలాంటి తప్పులు లేకుండా చేయగలదని ఆయన అన్నారు. విద్యార్థులకు వారి సామర్ధ్యాలకు అనుగుణంగా బోధనను అందించడంలోనూ, అంతరిక్ష పరిశోధనల్లో క్లిష్టమైన డేటాను విశ్లేషించడంలోనూ కృత్రిమమేధ కీలకపాత్ర పోషిస్తున్నదని ఆయన తెలిపారు. కృత్రిమమేధ వల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయని పేర్కొంటూ ఫ్యాక్టరీలు,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ,కస్టమర్ కేర్ వంటి రంగాల్లో దీనివల్ల అనేకమంది ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రతి అంశంపట్ల దీనిపై ఆధారపడటం వల్ల సొంత ఆలోచనాశక్తి, సృజనాత్మకత కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. సరైన నిబంధనలు, నైతిక విలువల పరిధిలో కృత్రిమ మేధస్సును ఉపయోగించుకుంటే ఇది మానవాళికి వరంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో 'విజ్ఞాన్' ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారి మాట్లాడుతూ సాంకేతికత ఎపుడూ మంచిది లేదా చెడ్డది కాదని, దానిని మనం ఎలా ఉపయోగిస్తామనే అంశంపై దాని ఫలితం ఆధారపడి ఉంటుందని తెలిపారు.

## బీఆర్ఎస్ నేత వాసిరెడ్డి వెంకటేశ్వర్లుకు మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఏన్కూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్‌లో ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి, చికిత్స గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలానే వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించడంతో పాటు, వెంకటేశ్వర్లు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని పార్టీ కార్యకలాపాల్లో మళ్లీ చురుకుగా పాల్గొనాలని నామ ఆకాంక్షించారు.

## ప్రత్యామ్నాయ పంటల్లో ఆయిల్ ఫామ్ సాగు, కూరగాయల సాగు మేలు - ఎం వి మధుసూదన్



**ఖమ్మం, నేటి శుభోదయ :** వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు ఉద్యాన పంటల సాగు వలన నీటి ఎద్దడి అధిగమించవచ్చనని, ఉద్యాన శాఖ ద్వారా డ్రిప్ సౌకర్యం కల్పించబడుతుందని జిల్లా ఉద్యాన అండ్ పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్ తెలిపారు.జిల్లాలో ఉద్యాన పంటల సాగు వివరాలను ఆయన మంగళవారం మీడియా ప్రతినిధులకు వివరించారు. జిల్లాలో ఉద్యాన పంట లైన పండ్ల తోటలు 35, 491 ఎకరాలు, మిరప 31, 772 ఎకరాలు, ఆయిల్ ఫామ్ 44,817 ఎకరాలు, కూరగాయలు 1356 ఎకరాలు, పూలు 90 ఎకరాలు అలాగే మల్బరీ 78 ఎకరాల సాగులో మొత్తం 1,57,000 ఎకరాలలో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు అని చెప్పారు. ఆయిల్ పామ్ విస్తరణ, ప్రభుత్వ ప్రోత్సాహకాలను తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ ఎంతో లాభదాయకం అని చెప్పారు. చట్టబద్ధత కలిగి, ప్రకృతి వైపరీత్యాలకు ప్రభావం లేని, కోతులు, తెగుళ్లు, దొంగతనాల సమస్య లేని, వరి, పత్తి, మిరప, మొక్కజొన్న కంటే నాలుగు రెట్లు అధిక ఆదాయం పొందే ఏకైక పంట ఆయిల్ ఫామ్. జిల్లాలో 44 ఎకరాలలో సాగులో ఉంది అని తెలిపారు. ప్రస్తుతం ఆయిల్ ఫామ్ గెలల టన్ను ధర రూ.23,2783/– ఉన్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ కొరకు ప్రభుత్వం ప్రోత్సాహకం క్రింద మొక్కలకు ఎకరాకు రూ.11,600/– లు, మొదటి సంవత్సరం నుండి నాలుగో సంవత్సరం వరకు రూ.2100/– చొప్పున రూ.8400/–, అంతర పంటలకు గాను నాలుగు సంవత్సరాలకు రూ.8,400/–, డ్రిప్పు కొరకు రూ.17,661/– మొత్తం మీద రూ.46,061/– ప్రోత్సాహకం కల్పిస్తుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 14500 ఎకరాల భౌతిక లక్ష్యమునకు గాను ఇప్పటి వరకు 7006 ఎకరాలలో సాగు చేపట్టబడినది. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు మొదటి నాలుగు సంవత్సరాలలో అంతర పంటగా కూరగాయలు, కోకో లాంటి పంటలను సాగు చేసుకుని అదనపు ఆదాయం పొందవచ్చు అని తెలిపారు. కూరగాయ పంటల సాగు విస్తీర్ణం, పెంపుదలకు చర్యలుఎలినివో ప్రభావం ప్రత్యామ్నాయ పంటల్లో కూరగాయల సాగు అన్ని విధాల మేలు తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభంతో రైతులు కూరగాయలు సాగు చేపట్టాలి. కూరగాయలకు డ్రిప్ సౌకర్యం కల్పించబడును. రాష్ట్రీయ కృషి వికాస యోజన పథకం కింద రైతుకు కూరగాయల ఐదు రకాల కూడిన విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది. అలాగే కాకర, బీర, దొండ సాగు చేసే రైతులకు ఒక ఎకరం విస్తీర్ణంలో శాశ్వత కూరగాయ పందిరికి రెండు లక్షల ఖర్చు అవుతుంది. అందులో లక్ష రూపాయలు ఉద్యాన శాఖ 50 శాతం రాయితీ కల్పిస్తుంది అని తెలిపారు.

## ఓటర్లు ఓట్ల నమోదును త్వరితగతిన పూర్తి చేసుకోవాలి -డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ, నేటి శుభోదయ :** ఓటర్లు తమ ఓట్ల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని డి.సి.ఎం.ఎస్ మాజీ చైర్మన్, మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాస రావు అన్నారు. ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ లో ( సర్ ) భాగంగా మంగళవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గట్టాయిగూడెం 36వ డివిజన్ 53 పోలింగ్ స్టేషన్, పాత పాల్వంచ లో 46వ డివిజన్ పరిధిలోని 77, 78 పోలింగ్ బూత్ ల పరిధిలో జరుగుతున్న ఓట్ల నమోదు కార్యక్రమాన్ని కొత్వాల సందర్శించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ వరకు ఓటర్ల నమోదు గడువును ఎన్నికల సంఘం నిర్దేశించింది గడువు సమీపిస్తున్నందు వలన నమోదు ప్రక్రియ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బి.ఎల్.ఓ లు ఓటర్లకు ఫారాలు పూరించే విధానంపై అవగాహన చేయాలని కొత్వాల అన్నారు . ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ పైడిపల్లి జయలక్ష్మి , బి.ఎల్.ఓ సందీప్, పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, బి. ఎల్ ఓ లు చందార్కర్, వరుణ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్,38వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జి చింతా నాగరాజు, గుర్రం వెంకటరత్నం, బండి రఘు, మిరియాల కొండల్ రావు, షేక్ ఖాజామియా, మసనం శరత్, బూసి శ్రీను, యాటా నాని తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.వి ప్రసాద్ కంటి ఆస్పత్రి సేవలు ప్రశంసనీయం

### -పాత పాల్వంచ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి



**పాల్వంచ, నేటి శుభోదయ :** పాల్వంచలోని ఎల్.వి ప్రసాద్ కంటి ఆస్పత్రి పేద ప్రజలకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలదేవి అన్నారు. మంగళవారం జెడ్.పి హైస్కూల్లో ఎల్.వి ప్రసాద్ ఆస్పత్రి, వైద్యులు, సిబ్బందితో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విమలదేవి మాట్లాడుతూ కంటి ఆస్పత్రి ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.వి ప్రసాద్ ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ దేవీ చందర్ రావు, విజన్ సెంటర్ కోఆర్డినేటర్ ఆర్.వినోద్, కీర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ బి.జ్యోతి ఆప్టికల్ అసిస్టెంట్ ఎన్.అరుణ, విజన్ టెక్నీషియన్స్ అచ్యుత్, పావని,దేవి, పాత పాల్వంచ జెడ్. పి హైస్కూల్ హెడ్ మాస్టర్ పద్మలత, ఎన్ శ్రీనివాస్, గ్రామస్తులు షేక్ ఖాజామియా, బూసి శీను, యాటా నాని, ఆర్.పి లు నాగమణి, పుష్పలత పాల్గొన్నారు.

## పీఆర్సీని వెంటనే అమలు చేయాలి

### -టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు షేక్. రంజాన్.



**ఏన్కూర్, నేటి శుభోదయ :** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లలు తెలంగాణ రెండవ పీఆర్సీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని 2023 జూలై నుంచి అమలు కావలసిన నూతన పిఆర్సీ పై ప్రభుత్వం వెంటనే నివేదిక తెప్పించుకొని సంఘాలతో చర్చించి అమలు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్,జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని కుర్నవల్లి పినపాక తల్లాడ మిట్టపల్లి బిల్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....కాంగ్రెస్ ప్రభుత్వంలో మూసివేసిన ప్రతి పాఠశాలలను తెరిపిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు పాఠశాలల సంఖ్యను కుదిస్తామనటం సమంజసం కాదని, వెంటనే ఆ ఆలోచనను విరమించుకోవాలన్నారు.హెల్త్ కార్డుల విధి విధానాలను రూపొందించి వెంటనే అమలు చేయాలని, 2024 మార్చి నుంచి రిటైర్డ్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలన్నారు . పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని,నిత్యావసర ధరలు పెరుగుతున్నందున పెండింగ్ లో ఉన్న ఆరు డి.ఏ లను వెంటనే విడుదల చేయాలన్నారు.హెల్త్ కార్డులపై వెంటనే వైద్యం అందించాలని కోరారు. మోడల్ స్కూల్స్, కేజీబీవీ, యుఆర్ఎస్ సిఆర్టి ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ లాల్ సయ్యద్,టి. శ్రీనివాసరావు,టీఎస్ యుటిఎఫ్ మండల నాయకులు రఫీ, రామకృష్ణస్వామి, కిషోర్, మురళీకృష్ణ, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి! -రాఘవేంద్ర గౌడ్



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** ఓటు హక్కు అనేది ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు మరియు పవిత్రమైన బాధ్యత అని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల గౌడ సంఘం అధ్యక్షుడు, బీజేపీ యువనేత తిరుమణి రాఘవేందర్ గౌడ్ అన్నారు.మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ పంచాయతీ భవనంలో ప్రజల సౌకర్యార్థం ఓటరు సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమం కోసం ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.అర్హులైన యువతీ యువకులు,ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవడమే కాకుండా, తప్పులు ఉంటే సవరించుకోవాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో పారదర్శకమైన, బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం ఎన్నికల సంఘం ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతోందని రాఘవేందర్ గౌడ్ గుర్తుచేశారు. ప్రభుత్వం కల్పించిన ఈ ప్రత్యేక అవకాశాన్ని వెల్జాల్ గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పెద్దపల్లి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్



**హైదరాబాద్, పెద్దపల్లి, నేటి శుభోదయ :**
పెద్దపల్లి మున్సిపాలిటీ అసిస్టెంట్ ఇంజనీర్ కల్లేపల్లి సతీష్ కుమార్‌ను కాంట్రాక్టర్ బిల్లు ప్రాసెస్ చేసి టీయూఎఫ్ఐడీసీకి పంపేందుకు రూ.2 లక్షల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా కరీంనగర్ ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి లంచం నగదును స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇంటి సోదాల్లో రూ.32.31 లక్షల లెక్కల్లో చూపని నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచగా కేసు దర్యాప్తులో ఉంది.

## వైద్య శిబిరం విజయ వంతం
### -బోజేడ్ల సూర్యం



**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఖమ్మం మ్యాక్స్, విజయ హాస్పిటల్ కంటి ఆస్పత్రి, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట కాలనీ అండ్ రామన్న పేటలో దాదాపు 200 పేషెంట్ వచ్చి కండ్లు దంతాలు చూపించుకొని వారు తగిన సూచనలు పొందారు . కొంతమందికి ఆపరేషన్లు చేయాలని, వారికి పరీక్ష ఫీజు తీసుకోకుండా హాస్పటల్ లో కూడా చెక్ చేస్తామని చెప్పారు . వారికి సహకరించిన రామన్నపేట, రామన్నపేట కాలనీ ప్రజలకు మా యొక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు భోజడ్ల సూర్య రావు, మాజీ కార్పొరేటర్ పీట్ల కృష్ణమూర్తి, నాయకులు బోడ వీరన్న, టి.కృష్ణారావు, ఏ కృష్ణ, దోస్పాటి సాకేత్, విజయ్, యూత్, గ్రామ పెద్దలు దోసపాటి శ్రీను, సాయి కృష్ణ, నాగరాజు, సోడా నరేష్, రాంబాబు, లావణ్య, నిరోష, రంబాయి, సృజన తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై నందిగామ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**షాద్నగర్, నేటి శుభోదయ :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ ప్రత్యర్థులు, రైతులను ఉద్దేశించి హింసను, ఆత్మహత్యలను ప్రేరేపించేలా మాట్లాడినందుకు గాను సీఎంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ శ్రేణులు నందిగామ పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈనెల 11న హైదరాబాదులోనీ మర్రి చిన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన అధికారిక మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. సీఎం వ్యాఖ్యలు రాజకీయ ప్రత్యర్థులు,రైతులను ఉద్దేశించి హింసను ప్రేరేపించేలా ఉన్నాయన్నారు.ఆత్మహత్యలకు ఉసిగొల్పేలా అత్యంత వివాదాస్పద,ప్రమాదకరమైన వ్యాఖ్యలు చేసినందుకు గాను భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) 2023 కింద సీఎంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని వారు తెలిపారు.రాష్ట్రంలో రాబోయే సూపర్ ఎల్ నినో కరవు పరిస్థితులపై ప్రభుత్వం ఎలాంటి ఏర్పాట్లు చేస్తోందని ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు సీఎం బహిరంగంగా సమాధానం ఇస్తూ..ఈ కరవు సమస్య తీరాలంటే ప్రతిపక్ష నాయకులు కే చంద్రశేఖర్ రావు,తన్నీరు హరీష్ రావు, కేసీఆర్ కుటుంబ సభ్యులు, రైతుల రక్తాన్ని తెలంగాణ పొలాల్లో చిందించడానికి కూడా నేను సిద్ధమే'అని వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు.ప్రతిపక్ష నాయకులు తమ ఒంటికి బండరాయి కట్టుకుని కాళేశ్వరం ప్రాజెక్టులో దూకి చావాలి.అప్పుడే తెలంగాణకు వీరి నుండి శాశ్వతంగా విముక్తి లభిస్తుంది అని ప్రత్యక్షంగా, బహిరంగంగా మాట్లాడడం హింసను ప్రేరేపించడమే' నని వారు తెలిపారు.ఫిర్యాదు చేసిన వారిలో సర్పంచుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ పిఎస్సిఎస్ చైర్మన్ మామిళ్ల విట్టల్,సర్పంచ్ జట్ట కుమార్,మాజీ సర్పంచులు గోవింద్ అశోక్,బండి రాజు, మాజీ ఎంపీటీసీ కట్న శ్రీశైలం, నాయకులు మాజీ కోఆప్షన్ నెంబర్ బేగ్,రంగాపూర్ ఆంజనేయులు,సాయి యాదవ్,మురళి,పరశురాం నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో ఖమ్మం ప్రభుత్వాస్పత్రి





- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిని 1000 పడకలు పెంచాలి
- ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలి
  - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరావు
- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలపై సిపిఎం సర్వే

**ఖమ్మం, నేటి శుభోదయ :**
సమస్యల వలయంలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి కొటమిట్లాడుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నున్నా నాగేశ్వరావు ఆరోపించారు. మంగళవారం సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు .ఈ సర్వేలో అనేక అంశాలు వెలుగులోకి వచ్చాయి . ఈ సర్వేలో సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకి ఒకే ఒక ఆసుపత్రి ప్రభుత్వ ఆసుపత్రి ఉందని ,ఈ ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా నుండి కాకుండా ఆంధ్రప్రదేశ్, చత్తీస్గడ్, తెలంగాణ నుండి వేల సంఖ్యలో వైద్యం చేయించు కోవడానికి రోగులు వస్తున్నారని, వైద్య సదుపాయాలు సరిగా లేవని అన్నారు. ఓపీలో నిలబడి చీటీ రాయించుకోవాలని, చీటీ రాయించుకోవడానికి లైన్లో సరిపోక జనం కిక్కిరిసిపోతున్నారని అన్నారు . వెంటనే ఓపీ సెంటర్ ని పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మందుల తీసుకునే కౌంటర్ దగ్గర కూడా జనాలు చాలామంది నిలబడి ఉంటున్నారని, మందులు కౌంటర్ ను కూడా మరొకటి పెంచాలని అన్నారు. 575 పడకల ఉన్న ఈ ఆసుపత్రిని వేయి పడకలుగా పెంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలన్నారు. అంతేకాకుండా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తగ్గట్టుగా కాంట్రాక్ట్ డాక్టర్లు కాకుండా రెగ్యులర్ డాక్టర్లను నియమించాలన్నారు. అంతేకాకుండా మాతా శిశు సంరక్షణ కేంద్రంలో గైనకాలజిస్ట్ల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి భవన నిర్మాణాల కోసం 300 కోట్లు మంజూరు చేయాలని అన్నారు. ఇప్పటికే నిర్మించిన కొత్త భవనాన్ని వెంటనే ప్రారంభించాలన్నారు. ఇప్పుడు ఉన్న పాత ఆస్పత్రిలోనే ఓపీలను సౌకర్యవంతమైన విధిగా మార్చడానికి ఇప్పటికే సుమారు 20 కోట్లు మంజూరు అయి ఉన్నాయని, అంతేకాకుండా పాత ఆస్పత్రిని రికన్సెప్ట్ చేసి రోగులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యవంతంగా నిర్మించాలన్నారు. ఇప్పటికే 6 కోట్లకు మంజూరైన ఎమ్మారై ని ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా కోట్లాది రూపాయల ఖర్చుపెట్టి మూలన పడేసిన స్కానింగ్ సెంటర్ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎమ్మారై, స్కానింగ్ లేకపోవడం వల్ల నిరుపేదలు పరీక్షలు చేయించుకోవాలంటే వేల రూపాయల ఖర్చు అవుతున్నాయని దీంతో పేదలు ఎవరి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వాటికి మరమ్మత్తులు చేసి ఉపయోగంలోకి తేవాలని కోరారు. ఆస్పత్రిలో రెగ్యులర్ గుండె సంబంధిత వ్యాధి వైద్యులు లేరని, వెంటనే రెగ్యులర్




డాక్టర్ను నియమించాలని అన్నారు. ఆస్పత్రిలో సిబ్బంది కూడా తగినంత మంది లేరని అన్నారు. శానిటేషన్ , పారిశుద్ధ కార్మికులు తగినంత మంది లేరని, తగినంత మందిని పెంచాలని అన్నారు. ఉన్న వారికి కూడా మూడు నెలలు ఆరు నెలలు పాటు జీతాలు సరిగా ఇవ్వకపోవడంతో వారు మధ్య మధ్యలో సమ్మెలు చేస్తుండడంతో పారిశుద్ధ సమస్య తీవ్రమవుతుందన్నారు. కార్మికులను కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా సదరన్ క్యాంపులో కూడా సౌకర్యాలు లేకపోవడంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా క్యాంపులు కూడా పెంచాలని కోరారు. అలాగే కాళ్లు విరిగిన చేతులు విరిగిన ఆర్థోపెడిక్ సంబంధించి ఎక్స్‌రేలు తీసి వెంటనే ఇవ్వాలని , ఎక్రే దగ్గర కనీసం మూడు నాలుగు గంటలు పడుతుందని, దీనివల్ల ప్రజలకి ఇబ్బంది అవుతుందని, రోగులకు ఆలస్యం కాకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు అలాగే రక్త పరీక్షలు దగ్గర కూడా చాలా ఆలస్యం అవుతుందని ,పరీక్షలు కూడా సుమారు మూడు నాలుగు గంటలు పడుతుందని రిపోర్ట్లు త్వరగా వచ్చే విధంగా చూడాలన్నారు . ఆసుపత్రిలో రోగులందరికీ నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని, వారానికి ఒకసారి నాన్ వెజ్ కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రోగులకు మందులన్నీ ప్రభుత్వ ఆసుపత్రిలోని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొంతమందికి ఈ మందులు దొరకవు బయట తెచ్చుకోండి అని చెప్పి చిట్టీలు రాస్తున్నారని ఆరోపించారు .అన్ని జబ్బులకు మందులు ఆసుపత్రి లోని ఇవ్వాలని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నరేందర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు యర్రా శ్రీనువాసురావు, బండారు రమేష్, ఎంఏ జబ్బర్, ఎస్కే మీరా సాహిబ్, టి విష్ణు, పి రమ్య, మెరుగు రమణా, ప్రవీణ్, మధు, ఎస్కే నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, వజేనేపల్లి శ్రీనువాసురావు, పి నాగసులోచన, ఎస్కే ఇమామ్, అమరావతి, కూరపాటి శ్రీను , బాగం అజితా, రాజు, సదానందం, కుటుంబ రావు, పోతురాజు వెంకట్, త్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెలు, టార్పాలిన్ ఇళ్ల పై సర్వే

**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
ఇందిరమ్మ ఇళ్ల లబిదారుల ఎంపిక కోసం గుడిసెలు, టార్పాలిన్ కప్పుకున్న ఇళ్లలో నివసించే వారి వివరాల పై సర్వే ప్రారంభించారు.నేలకొండపల్లి మండలం లోని రాయగూడెం, చెరువుమాధారం గ్రామాలలో మంగళవారం ఎంపీడీఓ యం.యర్రయ్య ఇంటింటా సర్వే చేపట్టారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి వివరాలు'అడిగి తెలుసుకుంటున్నారు. వారు ఎన్ని ఏళ్లగా ఆ ఇండ్లలో నివాసం ఉంటున్నారు. వారు ఎల్–1 జాబితా లో కాకుండా ఎల్–2 లో ఎందుకు నమోదైయ్యారు. అందుకు గల కారణాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు గుడిసెలు, టార్పాలిన్ కప్పిన ఇళ్లలో ఉంటున్న వారి వివరాలను సేకరణ " కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.



మండలం లోని అన్ని గ్రామాలలో సర్వే చేపట్టి నివేదికను జిల్లా అధికారులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పాఠాలు నేర్పిన త్రివేణి హౌస్ ఎలక్షన్స్-2026

**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఈరోజు హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఈ ప్రక్రియ ఎన్నికల ప్రక్రియను పోలి ఉండడం మూలంగా విద్యార్థిని విద్యార్థులు ఎన్నికల ప్రక్రియ పట్ల అవగాహన పెంచుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులను నాలుగు రంగుల పేర్లతో అనగా ఛత్రపతి శివాజీ –బ్లూ హౌస్, రాజరాజ నరేంద్ర గ్రీన్ హౌస్, శ్రీకృష్ణదేవరాయ–రెడ్ హౌస్, గణపతి దేవ–ఎల్లో హౌస్ లాగా విభజిస్తారని, ఆయా హౌస్లలో ఉన్న విద్యార్థిని –విద్యార్థులు వారి హౌస్ లకు సంబంధించి లీడర్స్ ,కో –లీడర్స్, ట్రెజరర్ మొదలైన బాధ్యతలను నిర్వర్తించడానికి తమ తోటి విద్యార్థుల నుండి ఎంపిక చేసుకుంటారు. ఈ ఎంపిక ప్రక్రియ మాక్ పోలింగ్ లాగా నిర్వహిస్తామని ఇందులో ఆయా బాధ్యతలను స్వీకరించడానికి ముందుకు వచ్చిన విద్యార్థినీ–విద్యార్థుల చేత ముందుగా నామినేషన్ ప్రక్రియ,ఆ తర్వాత ఎన్నికల గుర్తు కేటాయింపు, ఆపైన ప్రచారం పూర్తయిన తర్వాత ఎన్నికల ప్రక్రియ



జరుగుతుంది.ఈ ఎన్నిక రాజ్యాంగబద్ధంగా స్థానిక, మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికలు ఏ విధంగా జరుగుతుందో, అదే విధంగా జరిపి విద్యార్థుల్లో అవగాహన తీసుకొస్తామని అన్నారు. ఎన్నికైన విద్యార్థులు తమ తమ బాధ్యతల్లో సంవత్సరమంతా కొనసాగుతారని,మరుసటి సంవత్సరానికి మరల ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సిఆర్ఓ కాట్రగడ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న ,ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ ఉపాధ్యాయినీ– ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తిచేయాలి

### -పోలీస్ కమిషనర్ సునీల్ దత్





**ఖమ్మం, నేటి శుభోదయ :** పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తిచేసి అభియోగపత్రాన్ని నిర్ణీత గడువులోగా న్యాయస్థానంలో సమర్పించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం జిల్లా పోలీస్ అధికారుల నేరసమీక్ష సమావేశం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేర విచారణలో నిందితులకు శిక్షల శాతం పెరగడం అత్యంత ముఖ్యమని, దీనికోసం పకడ్బందీ దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణ, పోలీసు–ప్రాసిక్యూషన్ సమన్వయం అవసరమన్నారు. కొత్త చట్టాల ప్రకారం నిర్ణీత గడువులోగా ట్రయల్ పూర్తి చేయాలని, సాక్షులు భయపడకుండా భరోసా కల్పిస్తూ న్యాయస్థానానికి హాజరయ్యేలా చూడాలన్నారు.ఎన్డీపీఎస్ కేసులో న్యాయస్థానంలో నేరాన్ని రుజువు చేయడానికి ఆయా కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి , మాదకద్రవ్యాల స్వభావం, పరిమాణాన్ని శాస్త్రీయంగా నిర్ధారించే ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ నివేదిక ప్రధాన ఆధారమని అన్నారు. అదేవిదంగా జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలను అరికట్టడానికి స్పెషల్ దృష్టి పెట్టాలని, ఈగల్ బృందాలు, టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసుల సమన్వయంతో మూలలను కనిపెట్టాలని అన్నారు.వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. చోరీల నివారణకు, దొంగిలించబడిన సొత్తును బాధితులకు తిరిగి అప్పగించడానికి పోలీసులు సాంకేతికతను ఉపయోగిస్తూ రికవరీపై ప్రత్యేక దృష్టి పెట్టాలాని, నిందితుల గుర్తింపు, రికవరీ వేగవంతం చెయాలన్నారు.విచారణలో భాగంగా ప్రతి కేసు ను సాంకేతిక ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు, డిజిటల్ సాక్ష్యాలను సమర్ధవంతంగా వినియోగించి దర్యాప్తు చేపట్టాలని సూచించారు.శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేస్తూ నేరాలు జరిగిన తరువాత స్పందించడం కంటే..ముందస్తు నివారణ చర్యలు తీసుకోవడమే సమర్ధవంతమైన పోలీసింగ్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు.శాంతిభద్రతలు,నేరాల ధోరణి, పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే హాట్‌స్పాట్‌లు లేదా బ్లాక్ స్పాట్‌లలో ప్రాణనష్టాన్ని నివారించడానికి రోడ్డు భద్రతా చర్యలు, ఇంజనీరింగ్ మార్పులు, కఠినమైన ట్రాఫిక్ నియంత్రణలు చాలా ముఖ్యన్నారు. ప్రమాదకర మలుపులు, కూడళ్ల వద్ద స్పష్టమైన సైన్‌బోర్డులు, బ్లింకర్స్, స్పీడ్ బ్రేకర్లు, రంబిల్ స్ట్రిప్స్, గరిష్ఠ వేగపరిమితి సూచికలు పెట్టడం, రాత్రి సమయంలో స్పష్టత కోసం సోలార్ లైట్లు, వీధి దీపాలు మెరుగుపరచడం. గుంతలను పూడ్చడం, జారుడు రోడ్లకు తగిన గుర్తులు వేయడం వంటి చర్యలు సంబంధిత అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీలు వసుందర యాదవ్, రమణమూర్తి, తిరుపతి రెడ్డి, సారంగపాణి, ఫణిందర్,నర్సింహారావు, సర్వర్, సత్యనారాయణ, సాంబరాజు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ లో స్వీకరించిన ఫారాలను నిర్ణీత గడువులోగా డిజిటైజేషన్ చేయాలి

### -ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో తిరిగి స్వీకరించి, నిర్ణీత గడువులోగా వాటి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో శివాలయం వీధిలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బూత్ స్థాయిలో ఫారాల పంపిణీ, స్వీకరణ, డేటా ఎంట్రీ, డిజిటలైజేషన్ పనుల పురోగతిని తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఫారాలు పంపిణీ చేయడమే కాకుండా వాటిని పూర్తిగా పూరింపజేసి తిరిగి స్వీకరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఒక్కో ఫారం డేటా ఎంట్రీకి ఎక్కువ సమయం పడుతున్న ప్రాంతాల్లో అవసరమైన అదనపు సిబ్బందిని వినియోగించి పెండింగ్ తగ్గించాలని అన్నారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి, ఒక కుటుంబంలో ఒకరి మ్యాపింగ్ పూర్తయితే మిగిలిన అర్హులైన సభ్యులందరికీ కూడా మ్యాపింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేసి తగిన ఫాలోఅప్ చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు తదితర వర్గాల ఓటర్లకు బీఎల్ఓలు అవసరమైన సహకారం అందించి ఫారాలు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలంటే స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏలు, వాలంటీర్ల సహకారాన్ని వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్యుమరేషన్ పత్రాలలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు, బీఎల్ఓలు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి వంద శాతం ఫారాల పంపిణీ, సేకరణ పూర్తి చేయాలని, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, సూపర్వైజర్లు ప్రతిరోజూ బీఎల్ఓల పనితీరును సమీక్షిస్తూ అవసరమైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు.ఈ నెల 24వ తేదీలోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉన్నందున, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ తనిఖీలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్ -2026 ఎన్యూమరేషన్ ప్రక్రియను పరిశీలించిన

### మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం, నేటి శుభోదయ :**
ఖమ్మం మున్సిపల్ పరిధిలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సర్ –2026 కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎన్యూమరేషన్ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల , సేకరణ, మ్యాపింగ్, డిజిటలైజేషన్ పనులను సమీక్షించి, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి దశను ఖచ్చితత్వంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఫారాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి వివరాలను నమోదు చేసి, యాప్‌లో డిజిటలైజేషన్ సమయంలో కూడా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తదనంతరంకమిషనర్ 49వ డివిజన్‌లో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణం, 51వ డివిజన్‌లో డ్రైనేజ్ , 35వ డివిజన్‌లో డ్రైనేజ్ , 34వ డివిజన్‌లో రోడ్డును పరిశీలించారు. పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్మాణం జరిగిందా లేదా రోడ్డు వెడల్పు , ఎంత దూరం వేశారు డ్రైనేజీలో నీరు ఎక్కడ ఆగకుండా పోయేలా నిర్మాణం జరిగిందా లేదా అనేది పరిశీలించారు.

## తలకొండపల్లి మండల కేంద్రంలో డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలు.



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ మంగళవారం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్. మల్లు రవి, జన్మదిన ప్రత్యేకంగా చేయించిన కేకు, మరియు బాణాసంచార టపాకాయ కాలుస్తూ ఘనంగా నిర్వహించారు.అనంతరం పేద ప్రజలకు పండ్లు పొలాలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమనగల్ బ్లాక్ అధ్యక్షరాలు రమాదేవి మరియు డిసిసి ప్రధాన కార్యదర్శి, రఘు రాములు, సీనియర్ నాయకుడు డేవిడ్, కాకి కృష్ణ, అవాంఛ నరసింహ రాజిరెడ్డి, పయ్యావుల రమేష్, ఆమనగల్ మార్కెట్ డైరెక్టర్ అజీమ్,రవీందర్, మాజీ ఎంపిటిసి రాములు ,మాజీ ఎంపిటిసిజోగు రమేష్, గోపాల్, సింగల్, విండో వైస్ చైర్మన్ ఖానాపూర్ జంగయ్య, కృష్ణయ్య డిగ్రీ,రాజేందర్,పుట్ట పాండు, పోతుగంటి గణేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ,తిరుపతయ్య,పోతుగంటి సురేష్, కిరణ్, బైండ్ల శేఖర్,పోతుగంటి,జంగయ్య, పోతుగంటి కృష్ణ, కుమ్మరి అంజయ్య, పోతుగంటి యాదగిరి, మైసయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని భీమన్న దేవునికి ప్రత్యేక పూజలు



**నిజామాబాద్, నేటి శుభోదయ :** సిరికొండ మండలం, గొప్య తండా లోవర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ గ్రామంలోని భీమన్న దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సంప్రదాయాల ప్రకారం భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా మంజుల సంతోష్, ఉప సర్పంచ్ రమేష్, గ్రామ VDC చైర్మన్ శివరాం, సంతోష్, సుమన్, అంబర్‌లాల్, కరీం, మాజీ సర్పంచ్ రామచంద్రర్, హైదర్తో పాటు గ్రామ పెద్దలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి మంచి వర్షాలు కురవడంతో పాటు రైతుల పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భీమన్న దేవునిని ప్రార్థించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## నా భూమి ని నాకు ఇప్పించండి సారూ

### - ఆక్రమించుకున్న వారి పై చర్యలు తీసుకోవాలి
### - తహశీల్దార్ ఎదుట బాధిత మహిళ రైతు ఆందోళన




**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
నా భూమి నాకు ఇప్పించాలని మహిళ రైతు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఆందోళన చేపట్టారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కు వినతి ప్రతం'ను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన ధీరావత్ పుష్పావతి కి చెందిన 2 కుంటల భూమిని పక్క రైతు ఆక్రమించుకున్నారని తహశీల్దార్, పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అధికారుల సూచన మేరకు ఇరు వర్గాల వారు డిజిటల్ సర్వే. చేయించామని సర్వే లో 2 కుంటలు సదరు రైతు భూమిలో ఎక్కువగా ఉందని నిర్ధారించారని పేర్కొన్నారు. కానీ సంబంధిత అధికారులు తన భూమి ని అప్పగించే విషయంలో పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు చెందిన భూమిని తమకు అప్పగించాలని అదే విధంగా ఆక్రమించిన సదరు వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు తమకు న్యాయం చేయకుంటే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని పేర్కొన్నారు.

## వెల్జాల్ లో ఘనంగా డాక్టర్ మల్లు రవి జన్మదిన వేడుకలు. -పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు ఫైర్ బ్రాండ్ పిలిస్తే పలికే డాక్టర్.మల్లు రవి జన్మదిన వేడుకలను కేక్ కటింగ్ , వృద్ధులకు మహిళలకు పండ్ల పంపిణీ, చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సి వెంకట్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీలు జి శ్రీనివాసమూర్తి, ఎం అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు అజీజ్ నాయకులు ఏ .వెంకట్ రెడ్డి, వద్దే రాజు, పులిజాల విష్ణు, కే.చెన్నాయ్య, నసిర్, ఇర్ఫాన్, జాఫర్, చిపిరి దర్శన్, బొడ్డుపల్లి బాలస్వామి,పాల్గుణ ,నవీన్, ఆఫ్తాబ్, టి సత్యనారాయణ గౌడ్,ఎస్ జనార్దన్ రెడ్డి,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమంలో పాల్గొన్న నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నియోజక వర్గం, ఖమ్మం నగరం 38 వ డివిజన్ లో ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మంగళవారం పరిశీలన చేశారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సర్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి కమర్తపు మురళి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా మరియు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ తో కలిసి ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి ఒక్కరి హక్కు అని ఈ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు సైనికుని వలె పనిచేసి ప్రతి పౌరుని ఓటు హక్కు జాబితాలో చేర్పించచడానికి అధికారులతో కలిసి పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్దన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు కిలారు అనిల్ కుమార్, ముక్రం అలీ ఖాన్, 38 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ షోకత్ అలీ ,సర్దార్ ,కైసర్ , సలిం , జానీ మరియు తగదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతులు చిరు ధాన్యాల పంటలను సాగుచేయాలి -వ్యవసాయ అధికారి చెంద్రశేఖర్ రెడ్డి



**దమ్మపేట, నేటి శుభోదయ :** వర్షాలు లేని కారణంగా రైతులందరు చిరు ధాన్యాలు పంటలపై దృష్టి సాటించి పంటలను వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి యస్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మల్లారం రైతు వేదిక వద్ద మంగళవారం ఆయన రైతులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం వర్షాకాలం లో వరి పంట సుమారు పదివేల ఎకరాలు సాగు చేయడం జరిగింది అని ఈ సంవత్సరం ఇప్పటివరకు 1000 ఎకరాల లోపు విస్తీర్ణంలో వరి నాటడం జరిగింది దీనికి ప్రధాన కారణం ఎలిమినో ప్రభావం వలన సాధారణ వర్షపాతం కంటే తక్కువగా నమోదు కావడం చెరువులలో కుంట లలో నీళ్లు లేకపోవటం అదేవిధంగా బోర్లలో నీటి శాతం కూడా అనగా గ్రౌండ్ వాటర్ కూడా తగ్గిపోవడం వలన సాగు విస్తీర్ణం అనేది ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. రైతులు ఈ ఎలిమినో ప్రభావం ఉంది కాబట్టి జులై నెల అదే విధంగా ఆగస్టు నెలలో కూడా ఇదే విధమైన వాతావరణ పరిసితి ఉంటుంది అని అన్నారు. రైతు సోదరులు వరి కి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో సాగు అయ్యే అపరాలు అదేవిధంగా చిరుధాన్యపు పంటలు సాగు చేయవలసిందిగా రైతులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు, ఏఈఓ అనుబాబు, రైతులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో గౌరవం

**- కూసుమంచి మండలం గట్టుసింగారంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, నేటి శుభోదయ :** చదువుతోనే సమాజంలో గౌరవం లభిస్తుందని, విద్యార్థినులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టి విద్యతో పాటు క్రీడలను దినచర్యలో భాగంగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.మంగళవారం పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం గట్టు సింగారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలలోని వివిధ విభాగాలను పరిశీలించారు. వంట గదిని తనిఖీ చేసి విద్యార్థినులకు అందిస్తున్న ఆహార నాణ్యత, మెనూ అమలు, ప్రతిరోజు వండుతున్న భోజన పదార్థాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వండుతున్న ఆహార పదార్థాల నిల్వ, కూరగాయాల నాణ్యత చూశారు. వంటశాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, నాణ్యమైన కూరగాయలను ఎప్పటికప్పుడు తాజావి వండాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినులకు విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అన్నారు.పాఠశాలలోని విద్యార్థినులతో ఏమైనా సమస్యలు ఉన్నాయా ధైర్యం గా చెప్పండని కలెక్టర్ ఆరాతీశారు. పాఠశాలలో గ్రౌండ్ వాటర్ ఇబ్బందితో నీటి సమస్య ఉందని వివరించారు. తక్షణమే స్పందించి కలెక్టర్ ఆర్.డబ్ల్యూ.ఎస్, గ్రౌండ్ వాటర్ అధికారులను చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కంప్యూటర్ గది, తరగతి గదులు, ఇతర గదులను పరిశీలించి వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ విద్యార్థినులకు విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సాహం అందించేందుకు ప్రతీ కేజీబీవీలో క్రీడా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో విద్యార్థినులు ప్రతిరోజూ కనీసం రెండు గంటలు ఆన్‌లైన్ తరగతులను ఆసక్తితో నేర్చుకోవాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి మాక్ టెస్టులు నిర్వహించి, విద్యార్థినుల ప్రతిభను అంచనా వేయాలని తెలిపారు. ప్రాథమిక అంశాల్లో నైపుణ్యం పెంపొందించుకోవడం భవిష్యత్‌లో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చదివితేనే ఏదైనా సాధ్యం అవుతుందని, నిరంతర సాధనతో ఏ రంగంలోనైనా నైపుణ్యం సాధించవచ్చు అని విద్యార్థినులకు కలెక్టర్ గారు సూచించారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని, విద్యార్థినులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలన్నారు. మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు విద్య, క్రీడలను దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు.ఉపాధ్యాయులు విద్యార్థినులను తమ సొంత పిల్లలుగా భావించి, వారి చదువులో అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ తెలిపారు.ఈ తనిఖీలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఎంఈవో వీరయ్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముగ్గురు అక్రమ గంజాయి రవాణా, సరఫరాదారుల అరెస్ట్






**కల్లూరు, నేటి శుభోదయ :** కల్లూరు పట్టణానికి చెందిన షేక్ హబీబ్, బొడ్డు చందులు గంజాయి మత్తుకు అలవాటు పడి, గత ఏడాది 2025లో షేక్ హబీబ్ అతని స్నేహితులైన మణుగూరు పట్టణానికి చెందిన ఇరువురు వ్యక్తులతో కలిసి ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి వెళ్లి సన్నీ అనే వ్యక్తి దగ్గర నుండి గంజాయి కొనుగోలు చేసి కల్లూరులో చిన్న ప్యాకెట్లుగా చేసి త్రాగే అలవాటు ఉన్నవారికి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. జైలు నుంచి రిలీజ్ అయిన తర్వాత హబీబ్ కొద్దికాలం బాగానే ఉంటూ కల్లూరులోని ఒక రెస్టారెంట్లో పనిచేసి నాడని, కానీ రెండు నెలల నుంచి ఎటువంటి పని లేకపోవడంతో మణుగూరు అత్తగారింటికి వెళ్ళినప్పుడు పాత స్నేహితుడైన తేజావత్ రమేష్ కలువగా కలిసి ఇరువురు గంజాయి తాగారని, దాంతో మరల అలవాటు పడినాడని, కల్లూరు వచ్చిన తర్వాత గంజాయి కోసం బొడ్డు చందు ని సంప్రదించగా చందు కొద్దిమొత్తంలో 500 రూపాయలకు ముద్దునూరు లో తెచ్చి ఇచ్చాడని, కానీ ధర ఎక్కువగా ఉండడం గంజాయి తక్కువ రావడంతో హబీబ్ మరియు చందులు మరల ఒరిస్సా రాష్ట్రం మల్కనగిరి నకు తేదీ 07.07.26న వెళ్లినారని, అలా వెళ్ళుటకు బండి ఏర్పాటు చేసినందుకు తేజవత్ రమేష్ గంజాయిలో వాటా అడిగాడని, సరేనని తెచ్చిన దాంట్లో అరకేజీ తేజవత్ రమేష్ కి ఇచ్చారని, కల్లూరు వచ్చిన తర్వాత అట్టి గంజాయిని అమ్ముటకు చందు ద్వారా పేరవంచ గ్రామానికి చెందిన ప్రవీణ్, చిన్న ప్రవీణ్, హరీష్ లను సంప్రదించగా వారు ఒప్పుకున్నారని, దాంతో తేజావత్ రమేష్ దగ్గర ఉన్న అరకేజీ కూడా తెప్పించి, ముగ్గురు కలిసి మొత్తం మూడు కేజీలు అమ్మి మల్కనగిరి వెళ్లి మరలా పెద్ద మొత్తంలో లాభాలు గడిద్దాం అన్న దురుద్దేశంతో హబీబ్, చందు మరియు రమేష్ లు తేదీ 13.07.2026 న బండిపై పేరువంచ వెళ్లుచుండగా షుగర్ ఫ్యాక్టరీ దగ్గర వాహనాలు తనిఖీలో పోలీసు వారు పట్టుకున్నారు అని ఇట్టి గంజాయి విలువ ఒక కేజీ రూ 50 వేలు చొప్పున మొత్తం మూడు కేజీలు రూ 1,50,000 ఉండును అని తెలిపారు . తదుపరి ముద్దాయిల ముగ్గురిని సిఐ అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతుంది అని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో లో ఎస్ ఐ హరిత, హెడ్ కానిస్టేబుల్ నరసింహారావు, లక్ష్మీపతిలు, కానిస్టేబుళ్లు అయిన శ్రీనివాసరావు, సత్యనారాయణ, రఫీ, విజయ్, రంగారావు లు సహకరించినందున అబినందించారు. తదుపరి సిఐ ఈ గంజాయి అక్రమ కొనుగోలుచేసిన, రవాణాకు పాల్పడిన, విక్రయించిన, సేవించిన నేరం కావున అట్టి వారిపై చట్టరీత్య చర్యలు కఠిన చర్యలు చేపట్టబడతాయని, ఈ నేరాలకు పాల్పడే వారి సమాచారం తెలిపిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడుతుందని, వారి వివరాలకు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## రాక్ బాల్ నేషనల్ గేమ్స్‌కు సన్నాహాలు.. బీవీఆర్ ఐటీ కాలేజ్‌ను పరిశీలించిన కమిటీ



**హైదరాబాద్, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న రాక్ బాల్ నేషనల్ గేమ్స్ విజయవంతమైన నిర్వహణ కోసం నిర్వాహక కమిటీ నర్సాపూర్‌లోని బి వి ర్ ఐటీ కాలేజ్ ప్రాంగణాన్ని పరిశీలించింది. క్రీడల నిర్వహణకు ఈ వేదిక అనుకూలంగా ఉందని కమిటీ సభ్యులు నిర్ణయించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో సౌత్ ఇండియా ప్రెసిడెంట్ మురళి యాదవ్, వైస్ ప్రెసిడెంట్ రాదారి రామ్మోహన్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ మన్యం సునీల్ కుమార్ ముదిరాజ్, తెలంగాణ జనరల్ సెక్రటరీ చిటుకుల లక్ష్మణ్ నేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు మోర్ల కామేశ్వర గౌడ్ తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సౌత్ ఇండియా ప్రెసిడెంట్ మురళి యాదవ్ మాట్లాడుతూ, నర్సాపూర్‌లో జరిగే రాక్ బాల్ నేషనల్ గేమ్స్‌ను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. దేశం నలుమూలల నుంచి వచ్చే క్రీడాకారులు, కోచ్‌లకు నాణ్యమైన వసతి, ఆరోగ్యకరమైన ఆహారం, అన్ని రకాల సౌకర్యాలు కల్పించనున్నట్లు చెప్పారు. అలాగే పోటీలను వీక్షించేందుకు వచ్చే క్రీడాభిమానులకు కూడా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.భవిష్యత్తులో రాక్ బాల్ ఏషియన్ గేమ్స్ నిర్వహణకు కూడా నర్సాపూర్‌ను ఆతిథ్య వేదికగా తీర్చిదిద్దేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఈ నేషనల్ గేమ్స్ ద్వారా తెలంగాణలో రాక్ బాల్ క్రీడకు మరింత ప్రాచుర్యం లభించడంతో పాటు యువ క్రీడాకారులకు కొత్త అవకాశాలు ఏర్పడతాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# 46వ డివిజన్‌లో గాలికి వదిలేసిన పాలన

## - మౌలిక సదుపాయాల కల్పన కై ప్రజల డిమాండ్



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం నగరంలో గల 46వ డివిజన్‌లో ప్రజా సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నా, అధికారులు మాత్రం చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు సర్వత్రా చర్చనీయాంశం అయ్యాయి. రాజకవీధిలో రోడ్డుమీద ఇసుక పేరుకుపోయి దాదాపు 8 నెలలు గడుస్తున్నా, దానిని తొలగించే ప్రయత్నం కూడా చేయలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు వారి దృష్టికి తీసుకెళ్లినా, "మీ సమస్య ఒక్కటే మాకు పని కాదు" అన్నట్టుగా నిర్లక్ష్య ధోరణితో సమాధానాలు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.దోమల సమస్య రోజురోజుకీ పెరుగుతోంది. కనీసం ఫాగింగ్ చేయడం లేదు. కాలువల్లో దోమల నివారణ మందులు వేయడం లేదు. ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతున్నా బాధ్యత వహించాల్సిన వారు మాత్రం నిశ్శబ్దంగా ఉన్నారు. 5వ బ్లాక్‌లో రోడ్డు వేయడానికి పగులకొట్టిన రహదారి 12 నెలలు గడిచినా ఇప్పటికీ పూర్తి కాలేదు. మరోవైపు, కొత్తగా వేసిన రోడ్డు కేవలం 30 రోజుల్లోనే కూలిపోవడం మరింత ఆందోళన కలిగించే విషయం. ఈ సమస్యను పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు కనిపించలేదు."సర్ ఫారాలు మా దగ్గరే నింపించుకోవాలి, లేకపోతే మీ ఓటు పోతుంది" అంటూ ప్రజలను భయపెట్టే నాయకులకు, డివిజన్‌లో పేరుకుపోయిన సమస్యలు మాత్రం కనిపించడం లేదా? అని ప్రశ్నిస్తున్నారు. రాజకీయాలు చేయడానికి సమయం ఉన్న నాయకులు, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కూడా అదే స్థాయిలో చిత్తశుద్ధి చూపించాలని ప్రజలు కోరుతున్నారు.

**ఒక్కసారి ఆలోచించండి**

ఒక రోడ్డు వేసిన 30 రోజుల్లోనే కూలిపోతే, దాన్ని మరమ్మతు చేయడానికి లేదా మళ్లీ నిర్మించడానికి 10 రోజులు సరిపోతాయి?కమీషన్ల మీద ఉన్న ఇంట్రెస్ట్ ఈ పని పూర్తి చేయడం లో ఎందుకు లేదు ? అని డివిజన్ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా పెద్ద ప్రమాదం జరిగే వరకు వేచి చూడకుండా, వెంటనే ఈ పనులను పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని చెప్పక తప్పదు. ప్రజల ఓట్లు అడిగే ముందు, ప్రజల సమస్యలను పరిష్కరించండి.అదే నిజమైన ప్రజాసేవ అదే నిజమైన రాజకీయ చిత్తశుద్ధి అవుతోంది కదా అని డివిజన్ వాసులు అంటున్నారు.

# ఫామ్ పాండ్లు, నీటి సంరక్షణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్




**ఖమ్మం, నేటి శుభోదయ :**
వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్ల ఏర్పాటుతో పాటు నీటి సంరక్షణ కార్యక్రమాలను ఉద్యమంలా చేపట్టి, భూగర్భ జలాల పెంపు, పంటల వైవిధ్యీకరణ, ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించేలా అధికారులు కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి వ్యవసాయ, ఉద్యానవన, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో ఫామ్ పాండ్లు, నీటి సంరక్షణ, పంటల సాగు విధానాలపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో జూలై నెలలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదవుతుండటంతో భూగర్భ జలాల మట్టం తగ్గుముఖం పడుతోందని, భూగర్భ జలాలను పెంచేందుకు దోహదపడే ప్రతి కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయాలని ఆదేశించారు. ఫామ్ పాండ్లు భూగర్భ జలాల పెరుగుదలకు, రైతుల సాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. చిన్న పరిమాణంలోని ఫామ్ పాండ్లలో చేపల పెంపకాన్ని ప్రోత్సహించడం వల్ల ఖర్చులు అధికమయ్యే అవకాశం ఉన్నందున ఆ దిశగా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.జిల్లాలో సుమారు లక్షన్నర ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్న నేపథ్యంలో ఉద్యాన రైతులకు ప్రాధాన్యతనిస్తూ వీలైనంత ఎక్కువ మంది రైతులకు ఫామ్ పాండ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) తన క్లస్టర్‌లో ఫామ్ పాండ్ల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలని, ప్రతిరోజూ పురోగతిని పర్యవేక్షించి నివేదికలు సమర్పించాలని సూచించారు. ఉద్యానవన క్లస్టర్ అధికారులు కూడా తమ పరిధిలో కనీసం 300 ఫామ్ పాండ్ల లక్ష్యంతో పనిచేయాలని, వచ్చే మంగళవారం నాటికి కనీసం 50 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.జూలై నెలాఖరులోగా లబ్ధిదారుల గుర్తింపు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని స్పష్టం చేశారు. వీబీజీఆర్‌ఏఎంజీ పథకం క్రింద సోక్‌పిట్ల నిర్మాణ లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో అవసరమైన గ్రావెల్‌తో పాటు ఇతర నిర్మాణ సామగ్రిని ముందుగానే సమకూర్చి పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో ఐదు కమ్యూనిటీ సోక్‌పిట్లు నిర్మించాలని, స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎం), గ్రామపంచాయతీ నిధులను వీబీజీఆర్‌ఏఎంజీ నిధులతో అనుసంధానం చేసి ఆగస్టు 15లోపు అన్ని నీటి సంరక్షణ నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు.మండలాల వారీగా వర్షపాతం, ప్రస్తుత సాగు పరిస్థితులు, పంటల నమూనాలను సమీక్షించిన కలెక్టర్ రైతులకు పత్తిలో మిశ్రమ పంటలు, అంతర పంటల సాగు వల్ల అధిక ప్రయోజనం ఉంటుందనే సందేశాన్ని విస్తృతంగా చేరవేయాలని అధికారులకు సూచించారు.ఎల్‌నినో పరిస్థితుల కారణంగా ఈ ఏడాది వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున అధిక నీటి అవసరమయ్యే వరి, పత్తి పంటలను వేయవద్దని తెలియజేయాలని, రైతులు నష్టపోకుండా తక్కువ నీటి అవసరమయ్యే స్వల్పకాలిక పంటల సాగును క్షేత్ర స్థాయిలో ప్రోత్సహించాలని ఆదేశించారు. ముఖ్యంగా కంది, పెసర, చిరుధాన్యాలు వంటి పంటల సాగుపై ప్రత్యేకదృష్టి పెట్టాలని సూచించారు.గత ఏడాది ఇదే సమయానికి ఎంత విస్తీర్ణంలో ఏయే పంటలు సాగయ్యాయి, ప్రస్తుతం ఎంత విస్తీర్ణంలో సాగు జరుగుతోందనే వివరాలతో గ్రామాల వారీగా క్రాపింగ్ ప్యాటర్న్ నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలపై గ్రామాల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని, వాట్సాప్ గ్రూపులు, సామాజిక మాధ్యమాల ద్వారా రైతులకు క్రమం తప్పకుండా సమాచారం చేరేలా ఫాలోఅప్ నిర్వహించాలని సూచించారు.జిల్లాలో ఎల్‌నినో ప్రభావానికి గురయ్యే ఆయా గ్రామాల్లో రైతులు, స్థానిక మీడియా ప్రతినిధులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సాగునీటి శాఖ, వ్యవసాయ శాఖ సంయుక్తంగా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి జిల్లాలో నీటి లభ్యత, సాగు పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు.ప్రస్తుతం జిల్లాలో అందుబాటులో ఉన్న నీరు ప్రధానంగా త్రాగునీటి అవసరాలకే సరిపడే పరిస్థితి ఉందనే సందేశాన్ని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ అన్నారు. బోర్‌వెల్‌లపై ఆధారపడే రైతులు కూడా భూగర్భ జలాల తగ్గుదలను దృష్టిలో ఉంచుకుని స్వల్పకాలిక పంటల వైపు మళ్లేలా చైతన్యం కల్పించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను ప్రతి మండలంలో ముందుగానే సిద్ధంగా ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరి సాగు నుంచి ప్రత్యామ్నాయ పంటల వైపు ఎంతమంది రైతులు మళ్లుతున్నారో ప్రతి ఏఈవో రోజువారీగా నివేదించాలని, పంటల వైవిధ్యీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రతి మంగళవారం నీటి సంరక్షణ కార్యక్రమాలపై ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామని, ఫామ్ పాండ్లు, నీటి సంరక్షణ, పంటల వైవిధ్యీకరణ ప్రస్తుతం అత్యంత ప్రాధాన్య అంశాలని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఐదు ఎకరాల లోపు భూమి కలిగిన రైతుల జాబితాను ఏఈవోలకు అందజేసి ఫామ్ పాండ్ల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. రైతు వద్ద జాబ్ కార్డు తప్పనిసరిగా ఉండాలని, రైతు అంగీకరిస్తే పది రోజుల్లోనే ఫామ్ పాండ్ నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీబీజీఆర్‌ఏఎంజీ పథకం క్రింద ఫామ్ పాండ్లు నిర్మించబడతాయని వివరించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, ఆత్మ పిడి సరిత, ఉద్యానవన అధికారిణి అనిత, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఏఈవోలు, ఉద్యానవన క్లస్టర్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధి కి కృషి -నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం, నేటి శుభోదయ :**
తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి విశేష ప్రాధాన్యతఇస్తూ తొలి సారిగా నిర్వహించిన టిజి 20 లీగ్ తొలి ఎడిషన్ లో అన్విత ఖమ్మంఏసెస్ జట్టు రన్నరప్ నిలిచి ఖమ్మం జిల్లాకు విశేష గౌరవాన్ని తీసుకుని వచ్చింది. ఈ సందర్భంగా మొట్ట మొదటి సారిగా జిల్లా కు విచ్చేసిన సదర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు టీమ్ సభ్యులకు స్వాగతం పలికారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్అదే విధంగా అన్విత ఖమ్మం ఏసెస్ జట్టులో సభ్యులను, జట్టులో ఆడిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు తనయుడు సహేంద్ర విక్రమాదిత్యను, నందిని విక్రమార్క మల్లు లను



శ్రేణులతో కలిసి శాలువాతో సత్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ , సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు.

# ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించాలి



**నిజామాబాద్, నేటి శుభోదయ :** అర్హులైన జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో 100 శాతం ఉచిత విద్య అందించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పంచ రెడ్డి శ్రీకాంత్,వాగ్మారే సుభాష్ లు కోరారు.ఈ మేరకు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఇటీవల జిల్లాకు విచ్చేసిన విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణ కు ఉచిత విద్య అందించాలని ప్రెస్ క్లబ్ కార్యవర్గం కలిసి విన్నవించారు.ఈ వినతిపై స్పందించిన ఆమె జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించడం జరిగింది.కాగా సెలవు పై ఉన్న డీఈవో విధుల్లోకి వచ్చిన సందర్భంగా మంగళవారం ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఆధ్వర్యంలో కలిసి ఉచిత విద్యా అందించాలని విన్నవించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ స్పందిస్తూ....ఒకటి రెండు రోజుల్లో జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందేలా చూస్తానని,ఇతర జిల్లాలలో ఉన్న ప్రొసీడింగ్ ను పరిశీలించి నిజామాబాద్ జిల్లాలో కూడా ఉచిత విద్య అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సతీష్,కమిటీ సభ్యులు,జర్నలిస్టులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రభుత్వ ఎస్ఆర్‌జేసీ (బాలికల) కళాశాలలో ర్యాగింగ్ నిరోధంపై న్యాయ అవగాహన కార్యక్రమం




**ఖమ్మం, నేటి శుభోదయ :** జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి పి. దేవి మానస ఆధ్వర్యంలో ఖమ్మం బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రభుత్వ ఎస్ఆర్‌జేసీ (బాలికల) కళాశాలలో ర్యాగింగ్ నివారణపై న్యాయ అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వివరించారు. విద్యార్థినులు ఎటువంటి వేధింపులకు గురైనా వెంటనే కళాశాల యాజమాన్యానికి, యాంటీ ర్యాగింగ్ కమిటీకి లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యాసంస్థల్లో సురక్షితమైన, స్నేహపూర్వకమైన వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం విద్యార్థినులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. యువతులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్య, నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి సారించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అంకె అప్పారావు మృతి పట్ల పలువురు నివాళి



**నిజామాబాద్, నేటి శుభోదయ :** మధిర మండలం ఆత్కూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంకె సంధ్యారాణి భర్త అంకె అప్పారావు అనారోగ్య కారణాలతో కన్నుమూశారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహాన్ని మంగళవారం పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు తదితరులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.అప్పారావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అదేవిధంగా మాది జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆయన భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులుగా ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు పల్లెపోగు సత్యానందం, మీనుగు వెంకటేశ్వర్లు, మీనుగు చైతన్య, కంభంపాటి రవి, పుట్ట పుల్లారావు, అంకె లక్ష్మణ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని అంకె అప్పారావుకు నివాళులర్పించారు.

## అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం, నేటి శుభోదయ :**
కూసుమంచి మండలంలో చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, 100 పడకల ఆసుపత్రుల నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పురోగతి, నాణ్యత, పనుల వేగంపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కూసుమంచిలో విద్య అభివృద్ధికి కీలకమైన జూనియర్ కళాశాల పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మండల కేంద్రంలో చేపట్టిన ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయితే మండలం చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, నిర్మాణ పనుల్లో నాణ్యతలో రాజీ పడకుండా, ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.పనుల సందర్భంగా అవసరమైన నిర్మాణ సామగ్రి నాణ్యతను నిరంతరం పరీక్షించాలని, ప్రతి దశను ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల అమలులో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో వైద్యశాఖ, విద్యశాఖ ఇంజనీరింగ్ అధికారులు ఉమామహేశ్వర రావు, బుగ్గయ్య, కూసుమంచి తహసీల్దారు సైదులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కొందుర్గు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు




**షాద్‌నగర్, నేటి శుభోదయ :**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి హరీశ్ రావు తదితర బీఆర్ఎస్ నాయకులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసినట్లు పేర్కొంటున్న వివాదాస్పద అభ్యంతరకర వ్యాఖ్యలను నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పిలుపు మేరకు బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జిల్లేడు చౌదరిగూడ మండల పోలీస్ స్టేషన్‌లో ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు గణేష్ ఆధ్వర్యంలోలిఖితపూర్వక ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ రాజకీయ ప్రత్యర్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆరోపించారు ముఖ్యంగా హింసను ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొంటూ భారతీయ న్యాయ సంహిత బి ఎన్ ఎస్2023లోని సంబంధిత చట్టాల ప్రకారం తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు,

## తల్లి బిడ్డ ప్రాణాలు కాపాడిన యశోద హాస్పిటల్ డాక్టర్ జి.విక్రమ్ కుమార్




**నిజామాబాద్, నేటి శుభోదయ :**
థ్రోంబోటిక్ థ్రోంబోసైటో పెనిక్ పర్పురా అనేది అరుదైన,ప్రాణాంతకమైన మెడికల్ ఎమర్జెన్సీ అని సోమాజిగూడ యశోద హాస్పిటల్ కన్సల్టెంట్ క్లినికల్ హెమటాలజిస్ట్ & బిఎంటి ఫిజీషియన్,డాక్టర్ జి.విక్రమ్ కుమార్ అన్నారు.మంగళవారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జి.విక్రమ్ కుమార్ మాట్లాడుతూ....నిజామాబాద్ కు చెందిన ఒక గర్భిణీ థ్రోంబోటిక్ థ్రోం బోసైటోపెనిక్ పర్పురా(టీటిపి)అనే అరుదైన,ప్రాణాంతక రక్త సంబంధిత వ్యాధితో బాధపడుతు,అత్యంత విషమ పరిస్థితిలో సోమాజి గూడలోని యశోద హాస్పిటల్ కి చికిత్స కోసం రావడం జరిగిందని,ఆసుపత్రిలోని మల్టీడిసిప్లినరీ బృందం వేగంగా స్పందించి వ్యాధి ని నిర్ధారించింది.తక్షణమే అత్యవసర చికిత్సను అందించి,తల్లి గర్భస్థ శిశువు ఇద్దరికీ ఎలాంటి ప్రాణాపాయం లేకుండా భద్రత కల్పించారు.హెమటాలజీ బృందం వెంటనే వ్యాధిని నిర్ధారించి,టిటిపి కి అంతర్జాతీయంగా ఆమోదించబడిన అత్యుత్తమ చికిత్స అయిన థెరప్యూటిక్ ప్లాస్మా ఎక్స్చేంజ్ (ప్లాస్మా ఫెరిసి స్) ను,కార్టికోస్టెరాయిడ్ థెరపీతో కలిపి వెంటనే ప్రారంభించింది.పేషంట్ ఈ చికిత్సకు అద్భుతంగా స్పందించారు.ఆమె ప్లేట్ లెట్ కౌంట్ వేగంగా కోలుకుంది.ప్రస్తుతం తల్లి,బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని తెలిపారు.చికిత్స చేయక పోతే ఇది చాలా వేగంగా తీవ్రమవుతుందన్నారు.గర్భధారణ సమయంలో తల్లి,బిడ్డ ఇద్దరినీ రక్షించడానికి, ప్రాణాపాయం నుండి కాపాడటానికి,వ్యాధిని ముందుగా గుర్తించడం,వేగంగా నిర్ధారించడం తక్షణం థెరప్యూటిక్ ప్లాస్మా ఎక్స్చేంజ్ ప్రారంభించడం చాలా ముఖ్యమన్నారు.సకాలంలో నిపుణుల జోక్యం,సమన్వయంతో కూడిన మల్టీ డిసిప్లినరీ కేర్ విజయవంతమైన ఫలితాలను సాధించడంలో ఎంత ముఖ్యమో ఈ కేసు స్పష్టం చేస్తుందని అన్నారు.టీటీపీ అనేది ఒక అరుదైన రక్త సంబంధ వ్యాధి,ఇందులో శరీరం అంతటా చిన్న చిన్న రక్తపు గడ్డలు ఏర్పడతాయన్నారు.ప్లేట్లెట్ కౌంట్ తీవ్రంగా పడిపోవడం,ఎర్ర రక్త కణాలు నాశనంకావడం,మెదడు,మూత్రపిం డాలు,గుండె వంటి ము ఖ్యమైన అవయవాలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంటుందన్నారు.గర్భధారణ సమయంలో ఇతర సమస్యల లక్షణాలు,ఈ వ్యాధి లక్షణాలు ఒకేలా ఉండటం వల్ల,ఈ వ్యాధిని గుర్తించడం సవాలుతో కూడుకున్నదన్నారు.వ్యాధిని త్వరగా గుర్తించడం మరింత కీలకమన్నారు.ఈ విజయవంతమైన ఫలితం,అత్యధునాతన రోగనిర్ధారణ పద్ధతులు,థెరప్యూటిక్ ప్లాస్మా ఎక్స్చేంజ్ సౌకర్యాలు,సమన్వయంతో కూడిన మల్టీడిసిప్లినరీ కేర్ ద్వారా సంక్లిష్టమైన హెమటాలాజికల్ ఎమర్జెన్సీలను నిర్వహించడంలో సోమా జిగూడ యశోద హాస్పిటల్ కు ఉన్న అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుందన్నారు.అత్యంత విషమ పరిస్థితిలో ఉన్న రోగులకు సకాలంలో,ఆధారాలతో కూడిన చికిత్సను అందిస్తూ,తల్లులు వారి శిశువులకు సాధ్యమైనంత ఉత్తమమైన ఫలితాలను అందించడానికి ఆసుపత్రి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు.యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోందన్నారు.హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ సోమాజిగూడ,సికింద్రాబాద్,మలక్ పేట్,హైటెక్ సిటీలలో 4 ఆసుపత్రులు ఉన్నాయన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

### -ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్




**మంథని, నేటి శుభోదయ :**
వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా మంగళవారం చలో సెక్రటేరియట్ కార్యక్రమం లో భాగంగా తెల్లవారుజామున ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ మరియు జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్ ను మంథనిలో అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను జిల్లావ్యాప్తంగా అక్రమంగా అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇప్పటివరకు యూనిఫాంలు ఇవ్వలేదని పాఠ్యపుస్తకాలు కూడా సరిపడా ఇవ్వకుండా ప్రభుత్వం విద్యార్థులను చిన్నచూపు చూస్తుందని ఖాళీగా ఉన్న ఎంఈఓ,డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు అద్దె భవనాలలో కొనసాగుతున్న గురుకుల,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ హాస్టళ్లకు పక్కా భవనాలు నిర్మించాలని విద్యార్థులకు రావలసినటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లు రాక ప్రైవేట్ కళాశాలలో సర్టిఫికెట్లు ఇవ్వకుండా యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను చదువుకు దూరం చేయాలనే ఆలోచనతోనే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటలాడుతుందని మండిపడ్డారు వెంటనే రాష్ట్రప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

## తాగునీటిని వృధా చేస్తే జరిమానా విధింపు

### -కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

**నిజామాబాద్, నేటి శుభోదయ :**
ఎక్కడ కూడా తాగునీరు వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ఎవరైనా తాగునీటిని వృధా చేస్తే జరిమానాలు విధించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో రూ.10 వేలు,గ్రామ పంచాయతీల పరిధిలో రూ.5వేల జరిమానా విధించాలని సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తాగునీటి సరఫరా,సాగునీటి లభ్యత,భూగర్భ జలాల పెంపుదల తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లాలో ప్రధాన జలాశయాలైన నిజాంసాగర్,శ్రీరాంసాగర్ రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు,తాగు,సాగునీటి అవసరాలకు అవి ఏమేరకు సరిపోతాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....ఎల్ నినో ప్రభావం వల్ల ఈసారి వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నందున,అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవరసం ఉందన్నారు.ప్రత్యేకించి తాగునీటిని ఏమాత్రం వృధా చేయకుండా,భవన నిర్మాణాలు వంటి ఇతర అవసరాలకు మళ్లించకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు.ఎక్కడైనా తాగునీటిని వృధా చేస్తే,బాధ్యులకు జరిమానాలు విధించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అన్ని నివాస ప్రాంతాలకు,ప్రజల అవసరాలకు సరిపడా రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.ఇరిగేషన్,ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు అన్ని నివాస ప్రాంతాలలో తాగునీటి సరఫరా స్థితిగతులను పరిశీలించి సంయుక్తంగా సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు.వర్షపు నీటిని ఒడిసిపడుతూ,భూగర్భ జలాలు వృద్ధి చెందేలా అవకాశం ఉన్న చోట ఫాంపాండ్స్,ఇతర వాటర్ షెడ్ నిర్మాణాలు జరిపించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ముఖ్యంగా గ్రౌండ్ వాటర్ లెవెల్స్ పడిపోయిన చోట,నీటి వనరుల లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రాధాన్యత క్రమంలో వీటి నిర్మాణాలు చేపట్టాలని అన్నారు.ఎక్కడ కూడా తాగునీటి విషయమై ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.అదేవిధంగా ఖరీఫ్ పంటల సాగుకు ఆయా ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు అవసరమైన మొదటి,రెండు తడులు నీటిని అందించేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు,రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,డీ.ఆర్.డీ.ఓ సాయన్న,డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు,జిల్లా నీటి పారుదల శాఖ అధికారి ప్రకాశ్,ఆర్.డబ్ల్యూ.ఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**మధిర టౌన్, నేటి శుభోదయ :**
మధిర పట్టణానికి చెందిన పలువురు లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తలుపుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయం అందేలా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్, కోట డేవిడ్, నకిరేకంటి గోవింద్, మోదుగు బాబు, సబ్జా ప్రసాద్, సాలిక సురేష్, రంజిత్ సాహు తదితరులు పాల్గొన్నారు.







# ఇసుక మాఫియాపై చర్యలో ఘోర ప్రమాదం

## -ఖమ్మంలో విధి నిర్వహణలో రవాణా శాఖ కానిస్టేబుల్ అశోక్ తీవ్రంగా గాయాలు

**ఖమ్మం, నేటి శుభోదయ :** అక్రమ ఇసుక రవాణాపై చర్యలు చేపట్టిన రవాణా శాఖ సిబ్బందికి ఖమ్మంలో ప్రమాదం చోటు చేసుకుంది. విధి నిర్వహణలో ఉన్న రవాణా శాఖ కానిస్టేబుల్ అశోక్ తీవ్రంగా గాయపడిన ఈ ఘటన రవాణా శాఖలో తీవ్ర ఆందోళనకు గురిచేసింది.మంగళవారం ఉదయం ఖమ్మం పోలీసు కమిషనర్ కార్యాలయం సమీపంలో రవాణా శాఖ ఇన్‌చార్జి డీటీఓ శ్రీనివాస్ తన బృందంతో కలిసి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. అనంతరం స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్‌ను త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలిస్తుండగా, వెనుక నుంచి వేగంగా వచ్చిన బొలేరో వాహనం ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో విధులు నిర్వహిస్తున్న రవాణా శాఖ కానిస్టేబుల్ అశోక్ తీవ్రంగా గాయపడ్డారు.వెంటనే ఆయనను ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన అశోక్‌తో పాటు ఇన్‌చార్జి డీటీఓ శ్రీనివాస్ కూడా హైదరాబాద్‌కు వెళ్లి చికిత్సను పర్యవేక్షిస్తున్నారు.ఘటన విషయం తెలుసుకున్న రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి కిమ్స్ ఆసుపత్రికి చేరుకుని కానిస్టేబుల్ అశోక్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వైద్యులతో మాట్లాడారు. అలాగే జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు చంద్రశేఖర్ గౌడ్, రమేష్, పాండురంగారావు తదితర ఉన్నతాధికారులు కూడా ఆసుపత్రికి చేరుకుని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఇటీవలే భూపాలపల్లి జిల్లా డీటీఓ వెంకన్న విధి నిర్వహణలో జరిగిన లారీ ప్రమాదంలో మృతి చెందిన ఘటన ఇంకా మరువక ముందే, ఖమ్మంలో మరోసారి రవాణా శాఖ సిబ్బంది ప్రమాదానికి గురికావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనపై రవాణా శాఖ ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారు. అక్రమ రవాణాపై తనిఖీలు నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. అక్రమ ఇసుక రవాణాను అరికట్టే క్రమంలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న అధికారులకు తగిన భద్రతా చర్యలు కల్పించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



# ఎల్లమ్మ సన్నిధిలో భక్తులకు అన్నప్రసాదం

**శామీర్‌పేట, నేటి శుభోదయ :** ఆషాఢ అమావాస్య సందర్భంగా శామీర్‌పేట మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నామాల రమేష్–అరుణ దంపతులు, వారి కుటుంబ సభ్యులు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. శ్రావణ్–లావణ్య దంపతులు ఆలయానికి 25 కిలోల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, రాజీవ్ రహదారిపై ప్రయాణిస్తున్న వారు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.






14ఎస్ ఎమ్ పి టి 1 భక్తులతో పూజలు అందుకుంటున్న ఎల్లమ్మ తల్లి

# గోదావరి పుష్కరాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు -కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్ , నేటి శుభోదయ :** వచ్చే ఏడాది జూన్,జూలై మాసాలలో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు.గోదావరి పుష్కరాలు–2027 ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి మంగళవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర కన్సల్టెంట్ కుహూ గుప్తాతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.గోదావరి పరీవాహక ప్రాంతాలైన తుంగిని,పోచంపాడ్,తడ్ పాకల్ పుష్కర ప్రదేశాల వద్ద చేపట్టాల్సిన పనులు,కల్పించాల్సిన వసతులపై చర్చించారు.శ్రీరాం సాగర్ రిజర్వాయర్ తో కూడిన పోచంపాడ్ పుష్కరఘాట్ వద్ద పుణ్య స్నానాలు ఆచరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు వీ.ఐ.పీలు,వీ.వీ.ఐ.పీలు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున వాహనాల పార్కింగ్,సరైన రోడ్డు వసతి,అత్యవసర ఎగ్జిట్ వంటి అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.తడ్ పాకల్,తుంగిని పుష్కరఘాట్ల వద్ద కూడా అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి తేవాలన్నారు.పుష్కర ఘాట్ల వరకు అప్రోచ్ రోడ్లు,పుష్కర ఘాట్ల మరమ్మతులు వంటి పనులను ప్రాధాన్యతాక్రమంలో చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.నిర్దేశిత పుష్కర ఘాట్లను క్షేత్రస్థాయిలో సందర్శించి,ఇప్పటికే ఆమోదం తెలిపిన పనులు వెంటనే ప్రారంభం అయ్యేలా చూడాలని,అవసరమైన కొత్త పనులను గుర్తిస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్,ఆర్ అండ్ బీ,ఇరిగేషన్,ఎండోమెంట్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# వ్యవసాయ రంగం పరిరక్షణ కుఆగస్టు 10 దేశవ్యాప్తంగా జైలు భరో.

**ఏన్కూరు, నేటి శుభోదయ :** అమెరికా తో వ్యవసాయ వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి, విద్యుత్ సంస్కరణలు నిలుపుదల చేయాలి, మహాత్మ గాంధీ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేసే విధంగా ఉన్న జీ రాంజీ పథకం , లేబర్ కోడ్స్ అమలు కి వ్యతిరేకంగా ఆగస్టు 10 దేశవ్యాప్తంగా జరిగే జైలు భరో జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరగు సత్యనారాయణ కోరారు. మంగళవారం ఏన్కూరు మండలం సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో సదస్సు ఇటికాల లేని అధ్యక్షతన స్థానిక సిఐటియు ఆఫీసు నందు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ డివిజన్ కార్యదర్శి కొండబోయిన నాగేశ్వరరావు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ.... ఈ దేశంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై అధిక బారాలు పడుతున్నాయని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో రైతులకు యూరియా దొరకటం లేదని దానివలన రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన అన్నారు రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మూడు లేబర్గా కోడులుగా కుదించి కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు కూడా లేకుండా వేతనాలు అడిగే హక్కు కూడా లేకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తుందని ఆయన అన్నారు వ్యవసాయ కార్మికులు ఆనాడు యూపీఏ ప్రభుత్వంలో తెచ్చుకున్న చట్టాన్ని ఉపాధి హామీ చట్టాన్ని రూపుమాపి వి బి జి రామ్ జి అని కొత్త పేర్లు ముందుకు తెచ్చి ఈ చట్టాన్ని లేకుండా చేయాలని ఈ ప్రభుత్వ యోచిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు రైతులు ఇటీవల తెచ్చినటువంటి నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరం పాటు పోరాడి అనేకమంది రైతులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. అదేవిధంగా ఆ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు మూడు సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరుగుతున్నటువంటి జైలు పరో రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఏర్పుల రాములు రైతు సంఘం డివిజన్ కమిటీ సభ్యులు నాగేశ్వరావు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ముత్యాల వెంకటేశ్వర్లు నేలపట్ల వెంకటేశ్వర్లు నందూరి శ్రీనివాసరావు భూక్య లక్ష్మణ్ తంబళ్ల జయరాజు వేపాకు నరసరావు ఇంజం వేణు తదితరులు పాల్గొన్నారు.



# అన్నం పరబ్రహ్మ స్వరూపం



**మధిర, నేటి శుభోదయ :** అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల కల్లా అన్నదానం మిన్న అని పలువురు దాతలు అన్నారు. మంగళవారం వర్తక సంఘంలో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేడిశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి మంగళవారం అన్నదానం కార్యక్రమంలో భాగంగా అన్నదాతలు వేముల తిరుపతమ్మ భర్త వేముల తిరుపతి రావు సాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు. శ్రీ కళ్యాణ వెంకటేశ్వర ఆయన నందు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి దాతలు సహకరించాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమం లో ,కపిలవాయి జగన్మోహన్రావు,వెచ్చ శ్రీనివాసరావు, తదితరులు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన

## : నగర మున్సిపల్ కమిషనర్ వెంకన్న



**వరంగల్, నేటి శుభోదయ :** గ్రేటర్ వరంగల్ అభివృద్ధి కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిడబ్ల్యూఎంసి కమిషనర్ టి. వెంకన్న ఆదేశించారు.మంగళవారం నగరంలో సాగుతున్న వివిధ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడమే లక్ష్యంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యు ఎంసి) కమిషనర్ వెంకన్న మంగళవారం క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. నగరంలోని పలు ప్రాంతాలలో కొనసాగుతున్న మరియు ప్రతిపాదిత పనులను ఆయన స్వయంగా పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు.వరంగల్ నగర అభివృద్ధిపై అధికార యంత్రాంగం ఎంత సీరియస్‌గా ఉందో చూపించే చర్య ఇది. జిడబ్ల్యుఎంసి కమిషనర్ వెంకన్న పర్యటన నగరంలో కొనసాగుతున్న పనులకు వేగం తీసుకురానుంది.పలు ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు కమిషనర్ తన పర్యటనలో భాగంగా నగరంలోని పలు కీలక ప్రాజెక్టులను సందర్శించారు.

**అందులో ముఖ్యంగా :**

ప్రగతినగర్: ఇక్కడ నిర్మాణంలో ఉన్న 15 ఎంఎల్‌డీ, ఎస్టీపీ (వ్యర్థ నీటి శుద్ధి ప్లాంట్) పనులను పరిశీలించారు.రామ్‌నగర్: రామ్‌నగర్ పరిధిలోని ఐపీఎం మార్కెట్ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ప్రతిపాదిత ఎస్టీపీ స్థలాలు: దేవన్నపేట, రెడ్డిపురం ప్రాంతాల్లో నూతనంగా ప్రతిపాదించిన ఎస్టీపీ స్థలాలను కమిషనర్ భౌతికంగా పరిశీలించారు.లక్ష్మీపురం మార్కెట్: లక్ష్మీపురం మార్కెట్ ఏరియాను సందర్శించి అక్కడి వసతులపై అధికారులతో చర్చించారు.ఉర్సుగుట్ట: ఇక్కడ గల 5 ఎంఎల్‌డీ ఎస్టీపీని సందర్శించి దాని పనితీరును సమీక్షించారు.నాణ్యతతో కూడిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని: కమిషనర్ ఆదేశించారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. ముఖ్యంగా ఎస్టీపీలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వెంకన్న నిర్దేశం చేశారు.నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయని పక్షంలో చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ పర్యటనలో మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.వరంగల్ నగరంలోని ఎస్టీపీలు, మార్కెట్లు, ప్రతిపాదిత ప్రాజెక్టులు వంటి అభివృద్ధి పనులను జిడబ్ల్యుఎంసి కమిషనర్ వెంకన్న క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.మొత్తంగా జిడబ్ల్యుఎంసి కమిషనర్ వెంకన్న పర్యటన వరంగల్ నగర అభివృద్ధి పనులకు దిశానిర్దేశం చేస్తూ, అధికారుల్లో బాధ్యతను పెంచారు

## ఫరూఖ్‌నగర్ రూరల్‌లో ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ వేగవంతముగా 72.51% పూర్తి..



**షాద్నగర్, నేటి శుభోదయ :**
రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం రూరల్ పరిధిలోని ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం వేగవంతంగా కొనసాగుతోందని తహసీల్దార్ నాగయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలం రూరల్ పరిధిలో మొత్తం 50,407 మంది ఓటర్లకు పంపిణీ చేయాల్సిన ఎన్యుమరేషన్ ఫారాల్లో ఇప్పటివరకు 36,550 ఫారాలు పంపిణీ చేసి, 72.51 శాతం పంపిణీ–డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు అధికారులు, బీఎల్‌ఓలు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని చెప్పారు. ప్రజలు తమకు అందిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి ఈ నెల 24వ తేదీలోపు సంబంధిత బీఎల్‌ఓలకు అందజేయాలని తహసీల్దార్ నాగయ్య విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ విజయవంతం కావడానికి ప్రతి ఓటరు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ పథకాలు అందించడంలో సిపిఐ ముందంజ



**ఖమ్మం , నేటి శుభోదయ :**
అర్హులైన ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను చేరవేయడంలో సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు అన్నారు.మంగళవారం 28వ వార్డులోని చైతన్యనగర్‌కు చెందిన రేపాల సత్యనారాయణకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన రూ.60 వేల విలువైన చెక్కును ఆయన ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా దండి రంగారావు మాట్లాడుతూ, పేదలు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సిపిఐ పార్టీ నిరంతరం కృషి చేస్తోందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సహకారంతో, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిఫారసు మేరకు ఈ సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైందని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. సీఎం సహాయ నిధి చెక్కు అందడంతో లబ్ధిదారుడు రేపాల సత్యనారాయణ కుటుంబ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నాయకులు దండి సురేష్, కౌన్సిలర్ దండి రంగారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్, చైతన్య నగర్ నివాసులు నాగేశ్వరరావు, బాబురావు, రంగారావు, రమేష్, రియాజ్, భార్గవ్, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## భువన్ ట్యాక్స్ ఆధారంగా పెరిగిన ఆస్తి పన్ను తగ్గించాలి



**షాద్ నగర్, నేటి శుభోదయ :**
కొత్తూరు మున్సిపాలిటీలో భువన్ ట్యాక్స్ ఆధారంగా విధించిన ఆస్తి పన్నును పునఃపరిశీలించి సవరించాలని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మున్సిపల్ కమిషనర్ సాయితి రెడ్డికి వినతిపత్రం అందజేసింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువన్ ట్యాక్స్ అమలు తర్వాత గతంలో సుమారు రూ.10 వేలుగా ఉన్న ఆస్తి పన్ను రూ.20 వేలకు పెరిగిందని ప్రస్తుతం కొన్ని ఆస్తులకు అది రూ.30 వేల వరకు చేరడంతో మధ్యతరగతి సామాన్య కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు దీంతో పలువురు పన్ను చెల్లించలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు శంషాబాద్,షాద్‌నగర్ తదితర మున్సిపాలిటీలలో అమలులో ఉన్న ప్రజలకు అనుకూలమైన విధానాన్ని కొత్తూరు మున్సిపాలిటీలో కూడా అమలు చేయాలని భువన్ ట్యాక్స్ ఆధారంగా నిర్ణయించిన ఆస్తి పన్నును సమగ్రంగా పునఃసమీక్షించి న్యాయమైన స్థాయికి తగ్గించాలని కమిషనర్‌ను కోరారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ సోమ్లా నాయక్, మాజీ ఎంపీటీసీ మాదారం అనురాధ కృష్ణ గౌడ్,టిఆర్ఎస్ పార్టీ నాయకుడు మొర జనార్దన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి,ప్రజల సంక్షేమమే నా లక్ష్యం -ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్.



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :**
నియోజకవర్గ అభివృద్ధి,ప్రజా సంక్షేమ తన లక్ష్యమని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు.మంగళవారం శివరాం పల్లి న్యూ వీకర్ సెక్షన్ కాలనీలో రూ.23.5 లక్షలతో చేపట్టే డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..నియోజకవర్గం పరిధిలో ఇక్కడ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటిని సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి పనులను చేయించడం జరిగిందన్నారు.అదేవిధంగా ప్రభుత్వ పథకాలను కూడా అర్హులైన పేదలందరికీ అందించడం జరుగుతుందన్నారు.శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు తన దృష్టికి తేవడంతో వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించి ఈ డ్రైనేజీ పైపులైన్ల ఏర్పాటుకు నిధులను మంజూరు చేయించానన్నారు.అయితే ఈ డ్రైనేజీ సమస్యపై స్థానికులు ఎంతో పట్టుదలతో కృషి చేస్తూ తన దృష్టికి తెచ్చారన్నారు.వెంటనే అధికారులతో మాట్లాడి వీరైన్ని సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించడంతో అధికారులు ఎట్టకేలకు సమస్య పరిష్కారానికి ప్రణాళికను సిద్ధం చేసి తనకు తెలపడంతో అందుకు తగినన్ని నిధులు మంజూరు చేయించానని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఈ కాలనీలో ఏ సమస్య ఉన్న వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అధికారులు కూడా వీకర్ సెక్షన్ కాలనీలో ఏ సమస్య ఉన్నా వాటి పరిష్కారానికి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా స్థానికులు విద్యుత్ దీపాలు,విద్యుత్ స్తంభాలు,మరో రెండు చోట్ల సీసీ రోడ్డు నిర్మించాల్సి ఉందని తెలిపారు.వారి సమస్యలను విన్న ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీజీఎం జవహర్ అలీ,మేనేజర్ వెంకటేష్ గౌడ్,గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్,కాంగ్రెస్ నాయకులు ఆర్ శ్రవణ్ కుమార్,స్థానిక నాయకులు డి రమేష్,శివ కుమార్,పురుషోత్తం,హనుమంత్ రెడ్డి,స్థానికులు బాలు,తరమహా రాజ్,శ్యామ్,అనీల్,ప్రసాద్,తిమ్మన్న,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేత

### - సీతారామ సేవా సదన్ అధ్యక్షులు హరిబాబు

**మంథని, నేటి శుభోదయ :**
మంథని పట్టణంలోని సీతారామ సేవా సదన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు మంగళవారం ఉపకార వేతనాలు, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటుగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా సీతారామ సేవా సదన్ అధ్యక్షుడు హరిబాబు, సీనియర్ న్యాయవాది రఘోత్తం రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గట్టు గంగాధర్ మాట్లాడుతూ, సమాజ సేవే లక్ష్యంగా సీతారామ సేవా సదన్ విద్య, వైద్యం, సామాజిక సేవ రంగాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిపై కొంతమంది తల్లిదండ్రులు ఇప్పటికీ అపోహలతో చిన్నచూపు చూస్తుండటం బాధాకరమన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ విద్యా ప్రమాణాలను పెంచేందుకు అనేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, సందేహాలను నివృత్తి చేసుకుంటూ నేర్చుకునే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొన్నప్పుడే ఉపాధ్యాయులు కూడా మరింత సమర్థవంతంగా బోధించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివి నేడు అనేక మంది ఉన్నత పదవుల్లో సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరగాలంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ జీతాలు పొందుతూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో



చదివించడం సమాజానికి సరైన సందేశం కాదని అభిప్రాయపడ్డారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని సీతారామ సేవా సదన్ ప్రతినిధులు తెలిపారు. తమ పిల్లలను ప్రోత్సహించడానికి ఉపకార వేతనాలు పంపిణీతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వెలిబుచ్చారు. ఈ క్రమంలో గుంజపడుగు గ్రామానికి చెందిన ఎండీ. రయాన్ కు ఉపకార వేతనం అందజేయడంతో విద్యార్థి తండ్రి ఎండీ. జాఫర్ సేవా సదన్ కు, నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొల్లారపు శ్రీనివాస్, శ్రీరాంభట్ల అంబరీష్ , అష్టదని గంగాధర్, లోకే మనోహర్, దుద్దిళ్ళ గణపతి, సేవా సదన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## టి పి యు ఎస్ ధర్నా కి సంఘీభావం తెలిపిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

**నిజామాబాద్, నేటి శుభోదయ**
విద్యారంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ అలసత్వానికి నిరసనగా (టిపియుఎస్) తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద చేస్తున్న ధర్నాకు బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....అన్నం పెట్టే రైతాంగం వర్షాలు లేక,ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతుంటే,విద్యను అందించే ఉపాధ్యాయులు సైతం తమ న్యాయమైన డిమాండ్ల కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి రావడం ఈ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.రాష్ట్రంలో సుమారు 51 శాతం పిఆర్సి పెండింగ్‌లో ఉంది.అలాగే,దేశంలోనే మరెక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ఆరు డీఏ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి.వీటిని వెంటనే విడుదల చేయాలన్నారు.గతంలో పిసిసి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నేటి ముఖ్యమంత్రి,ఇప్పుడు విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు?మూసీ నది ప్రక్షాళనకు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడానికి ఉన్న ఆసక్తి,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎందుకు లేదన్నారు.రాష్ట్రంలో సుమారు 8 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్,4 వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయి.ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు.ఉపాధ్యాయులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వమూ బాగుపడలేదు.రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరిచి,వెంటనే పెండింగ్‌లో ఉన్న పిఆర్సి,డీఏలను అమలు చేయాలి.ఎన్నికల సమయంలో నిరుద్యోగ,ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తామని పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఎందుకు మర్చిపోయారు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారు?ప్రభుత్వం ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి.ఒక వేళ ప్రభుత్వం మొండి వైఖరిని వీడకపోతే,ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాయులకు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో (టిపియుఎస్) తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు కిషన్ రెడ్డి,మధుసూదన్ చారి,వరప్రసాద్,బద్రీనాథ్,కృష్ణవేణి,కవిత, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం | హైదరాబాద్
01 - 07 - 2026
www.netisubhodaya.com
నేటి శుభోదయ



# "పర్యాటక గుమ్మం" ఖమ్మం, కొత్త శోభతో 'హరిత భవన్'

- రూ.40 కోట్లతో నిర్మాణం
- మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ
- సచివాలయంలో మంత్రి సమీక్ష
- మంత్రి జూపల్లికి లేఖ రాసిన తుమ్మల
- నిధులు వెంటనే మంజూరుకు విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి..

**హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాను రాష్ట్ర పర్యాటక పటంలో మరింత ప్రముఖంగా నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోంది. "ఖమ్మం జిల్లా పర్యాటక గుమ్మంగా శరవేగంగా రూపుదిద్దుకుంటుంది. ఇక్కడి పర్యాటక, ఆతిథ్య మౌలిక సదుపాయాల కొరతను ప్రతిపాదిత హరిత భవన్ పూర్తిగా తీరుస్తుందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. లకారంపార్క్ సమీపంలో నిర్మించనున్న 'హరిత భవన్' ప్రాజెక్టుపై గురువారం సచివాలయంలో ఆయన అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది.







### "హరిత హోటల్ కాదు.. హరిత భవన్"

సమావేశంలో పర్యాటక శాఖ అధికారులు లకారంపార్క్ పరిసర ప్రాంతాల్లో సుమారు 5 ఎకరాల విశాలమైన స్థలంలో నిర్మించనున్న ఆధునిక హోటల్ ప్రణాళికను మంత్రి తుమ్మలకు సమగ్రంగా వివరించారు. ప్రతిపాదిత నిర్మాణానికి తొలుత 'హరిత హోటల్' అని పేరు పెట్టగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా "దీనిని 'హరిత భవన్'గా మార్చండి" అని మంత్రి తుమ్మల సూచించారు.

### "వెంటనే ప్రతిపాదనలు తీసుకురండి"

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ.40 కోట్ల మేర వ్యయం అవుతుందని అధికారులు మంత్రికి వివరించగా "సంబంధిత ప్రతిపాదనలను వెంటనే సమర్పించండి. అవి అందిన వెంటనే పరిపాలనా అనుమతిని త్వరితగతిన మంజూరు చేస్తాం. ప్రజలకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదు" అని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సరీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్, కన్సల్టెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి జూపల్లికి తుమ్మల లేఖ

సత్వర నిధులు మంజూరు చేయాలని మంత్రి తుమ్మల జూపల్లిని కోరారు.జిల్లా అభివృద్ధి పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకుంటూ.. జూలై 14న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. హోన్‌బుల్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు లేఖ రాశారు. అందులో "తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ నియమించిన కన్సల్టెంట్ ఈ ప్రాజెక్టుకు తాత్కాలిక అంచనా వ్యయాన్ని రూ.40 కోట్లుగా సమర్పించారు. ఇప్పటికే జిల్లా యంత్రాంగం హరిత భవన్ ఏర్పాటు కోసం 5 ఎకరాల భూమిని గుర్తించి కేటాయించిందని పేర్కొన్నారు.



### "ఖమ్మం జిల్లా ముఖచిత్రమే మారుతుంది", జూపల్లికి విజ్ఞప్తి

"జిల్లాకు వచ్చే పర్యాటకులు, భక్తులు, వాణిజ్య సందర్శకులు, అధికారులకు ఈ భవన్ నాణ్యమైన వసతి కల్పించడంతో పాటు సదస్సులు, సమావేశాలు తదితర కార్యక్రమాలకు అత్యుత్తమ వేదికగా ఉపయోగపడుతుంది" అని లేఖలో మంత్రి తుమ్మల వివరించారు. జిల్లా అభివృద్ధే ధ్యేయంగా "ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యతపై మంజూరు (శాంక్షన్) ఇవ్వాలని, టెండర్ల ప్రక్రియను చేపట్టి వీలైనంత త్వరగా నిర్మాణ పనులు ప్రారంభించాలని" మంత్రి జూపల్లి కృష్ణారావును ఆయన కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం జిల్లా నిజమైన అర్థంలో రాష్ట్ర పర్యాటక గుమ్మంగా వెలుగొందుతుందని అధికార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# ఇసుకను అక్రమంగా దారి మళ్లించిన మెండోరా ఆర్.ఐను సస్పెండ్ చేసిన కలెక్టర్



**నిజామాబాద్, నేటి శుభోదయ :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేరిట ఇసుకను అక్రమంగా దారి మళ్లించాడనే ఫిర్యాదు మేరకు,మెండోరా రెవెన్యూ ఇన్స్ పెక్టర్ (ఆర్ఐ) సదానంద్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో అధికారులు గట్టి నిఘా కొనసాగిస్తున్న విషయం విదితమే.మన ఇసుక వాహనం బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే ఇసుక తరలింపునకు అనుమతులు జారీ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో మెండోరా మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ సదానంద్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేరిట ఇసుక తరలింపునకు అనుమతులు పొంది,ఇసుక నిల్వలను దారి మళ్లిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి వచ్చింది.ఈ విషయమై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను సైతం అధికారులతో వాకబు చేయించగా,తమకు ఇసుక అందలేదని వెల్లడించారు.దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి,మెండోరా రెవెన్యూ ఇన్స్ పెక్టర్ సదానంద్ ను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇసుక అక్రమ దారి మళ్లింపు విషయమై పూర్తి స్థాయిలో విచారణ జరిపి సమగ్ర నివేదిక సమర్పించాలని మైనింగ్ ఏ.డీని ఆదేశించారు.ఇసుక రవాణాలో అక్రమాలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని,అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

# హైదర్ నగర్ స్కూల్ నిర్మాణంలో ఉన్న సందర్భంగా ఇనుప మెట్లను అందచేసిన ఎండి కలీం



**హైదర్ నగర్, నేటి శుభోదయ :** 2002 ఎన్నికల్లో ఓటు వేసిన ఓటర్లం దరూ 2026 ప్రకారంగా అప్పటి నెంబర్లు మార్పులు చేర్పు లను చేస్తూ ఎన్నికల అధికారులు సూచించిన సూచనలతో రాష్ట్ర మంతటా జరుగుతున్న సర్ కార్యక్రమంలో భాగంగా హైదర్ నగర్ లో బిఎల్ఓ లు స్కూల్ బిల్డింగ్ లో కూర్చోవడం జరిగింది. ఇక్కడికి వస్తున్న పాత ఓటర్లలతో పాటు కొత్తవారు కూడా సర్ ఫారాలను నింపించే పద్ధతులు కొంత మంది బిఎల్ ఓ లకు అవగాహన లేకపోవడం ఓటర్లకు జరుగుతున్న అసౌకర్యాలను సరిదిద్దే వారు లేకపోవడంతో వారికి ఓటు రాకపో వడం ఇబ్బందిగా మారకూడదన్న విషయమై తన వద్ద ఉన్న కొంత మంది యువకు లను సైతం బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎండి కలీం ఏర్పాటు చేయడం జరిగింది.కాగా సోమవారం రోజు ఆల్విన్ కాలనీ డిప్యూటీ కమిష నర్ చాముండేశ్వరి మేడంతో ఈ విషయాన్ని ప్రస్తావించగా,తన సిబ్బంది సైతం పంపుతు న్నానని తెలిపిందని తెలియజేశారు.ఏదే మైనాప్పటికీ ఓటర్ల హైదర్ నగర్ ప్రభుత్వ పాఠశాల నిర్మాణ దశలో ఉండడం తో బిఎల్ఓల దగ్గరరావాలంటే స్కూల్ బేస్మెంట్ ఎత్తుగా ఉండడంతో ఎక్కలేక దిగలేక ఇబ్బందులు పడుతున్న వారి కోసం రూ.12 వేలకు పైచిలుకు తన సొంత ఖర్చులతో ఇనుప మెట్లు నిర్మించి ఇచ్చానని తెలి పారు. దీంతో వచ్చే పోయేవారు చక్కగా దిగడం ఎక్కడం చేస్తుండడం ఆయన ఎంతో సంతోషించడం తోపాటు వచ్చిన అధికారులుసై తం ఎండి కలీమ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రామ్ నరేష్ నగర్ కాలనీ అధ్యక్షులు నక్క శ్రీనివాస్, న్యాయవాదులు (బీఆర్ఎస్) నా యకులు సిందం శ్రీకాంత్, ఎంఏ ఖదీర్, వెంకటేష్ యాదవ్,జమీ రుద్దీన్, ఆశు, బాబు జాకీర్ దస్తగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ గణనపై వివిధ పార్టీలతో తహసీల్దార్ అవగాహన సమావేశం - చిన్నంబావి మండల తాహసిల్దార్ శ్రీనివాస్

**వనపర్తి, నేటి శుభోదయ :**
ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటరు సవరణ సర్వేను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మండల తహసీల్దార్ కె శ్రీనివాస్ ప్రజలను మరియు రాజకీయ నాయకులను కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్నంబావి మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న వలస ఓటర్లు అధికంగా ఉండటంతో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటి ఎన్యూమరేషన్ నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వలస ఓటర్లను గుర్తించి వారి వివరాలు అందించేలా రాజకీయ పార్టీలు చొరవ చూపాలని కోరారు. ఒక వ్యక్తికి ఒకే నియోజకవర్గంలో మాత్రమే ఓటు ఉండాలని, రెండు ప్రాంతాల్లో ఓటు నమోదు ఉంటే ఎన్నికల చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు ఏడాది వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. మరణించిన వారు, అర్హత లేని వారు, నకిలీ ఓటర్లు, ఇతర ప్రాంతాలు లేదా విదేశాలకు శాశ్వతంగా వెళ్లిన వారి పేర్లను నిబంధనల మేరకు ఓటరు జాబితా నుంచి తొలగిస్తున్నామని చెప్పారు.



అర్హులైన ప్రతి ఒక్కరూ అవసరమైన పత్రాలతో గడువులోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి వార్డు, ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో నమోదు ప్రక్రియ కొనసాగుతోందని, ఎస్ఐఆర్ సర్వే విజయవంతానికి రాజకీయ పార్టీల నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో రెవెన్యూ సిబ్బంది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తగరం కాన్షిరాం, మాజీ సర్పంచ్. తిరుపతయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిన్నమారు బోయ మద్దిలేటి, కోళ్ల ఆంజనేయులు తదితర వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# సాయిబాబా కాలనీలో బోనాల ఉత్సవాలకు ఘన సన్నాహక సమావేశం



**షాద్‌నగర్, నేటి శుభోదయ :** షాద్‌నగర్ పట్టణంలోని 6వ వార్డు పరిధిలో గల సాయిబాబా కాలనీలో బోనాల మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా 6వ వార్డు కౌన్సిలర్ డి. రాజు నాయక్ హాజరుకాగా, కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆయననను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి కాలనీ అభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షుడు జె. శ్రీనివాసులు మాట్లాడుతూ, "సాయిబాబా కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరం. బోనాల పండుగను భక్తి, శ్రద్ధలతో పాటు ఐక్యతకు ప్రతీకగా నిర్వహిద్దాం. యువత, మహిళలు, పెద్దలు అందరూ బాధ్యతగా పాల్గొని విజయవంతం చేయాలి. కాలనీ పరిశుభ్రత, భద్రత, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి కార్యక్రమాన్ని ఆదర్శవంతంగా నిర్వహించుకుందాం. కాలనీ అభివృద్ధి కోసం అందరి సూచనలు స్వాగతించబడతాయి" అని అన్నారు.ముఖ్య అతిథి కౌన్సిలర్ డి. రాజు నాయక్ మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధికి ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బోనాల ఉత్సవాలు శాంతియుతంగా, వైభవంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో కాలనీ అభివృద్ధి కమిటీ కార్యదర్శి కిరణ్ కుమార్, కోశాధికారి రాజేష్, గౌరవ అధ్యక్షుడు మంగ శంకర్ (ASSG), 26వ వార్డ్ కౌన్సిలర్ శివ (ఎస్పి), ముఖ్య సలహాదారు పినపాక ప్రభాకర్, సమన్వయకర్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సమావేశంలో బోనాల ఉత్సవాల నిర్వహణ, ఆలయ అలంకరణ, భక్తులకు సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పరిశుభ్రత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు."కాలనీ అభివృద్ధి – ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యం" అనే సందేశంతో సమావేశం విజయవంతంగా ముగిసింది.

# ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజు రీ అంబర్స్ మెంట్ సత్యాగ్రహ దీక్ష..

## - సత్యాగ్రహ దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సంఘీభావం..

**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** ఫీజు రీయింబర్స్ మెంట్ సాధనకై ఆర్. కృష్ణయ్య హైదారాబాద్ లోనీ ధర్నా చౌక్ వద్ద సత్యాగ్రహ దీక్షచేపట్టారు. ఈ దీక్షకు బీసీ కుల సంఘాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మద్దతు తెలిపారు. ఆర్. కృష్ణయ్యతో పాటు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఫీజు బకాయిల స్కీమును రద్దు చేయాలనే ప్రభుత్వ కుట్రను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజుల బకాయిలు 8 వేల కోట్లు వెంటనే విడుదల చేయాలని, పాత విధానం కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్. కృష్ణయ్య చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు పెద్ద ఎత్తున విద్యార్థులతో ర్యాలీగా తరలి వచ్చి మద్దతు ప్రకటించారు. ఈ సత్యాగ్రహ దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విచ్చేసినారు , తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కొంటు ముకుందం , తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ , తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల సంఘాల ముఖ్య సలహాదారు పట్లూరి కృష్ణమోహన్ , శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు , బీసీ యువజన నాయకులు భేరి చంద్రశేఖర్ యాదవ్, బిసి సంఘాల నాయకులు కార్యకర్తలు యువజనులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ముద్రగడ పద్మనాభం మరణం పట్ల మాజీ మంత్రి పువ్వాడ సంతాపం

**ఖమ్మం, నేటి శుభోదయ :** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ నాయకులు ముద్రగడ పద్మనాభం మరణం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలిపారు.నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజా జీవితంలో ముద్రగడ విశిష్ట సేవలు అందించారని అన్నారు. ముద్రగడ పద్మనాభం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు, అనుచరులకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## ప్రేమావతి పేట్ గ్రామంలో సార్ ఫారమ్స్ పురిస్తున్న ఎడ్లకాడి సూర్యం



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని ప్రేమావతి పేట్ గ్రామంలో సార్ ఫారమ్స్ ప్రజల దగ్గర వెళ్లి వాటిని నింపడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడ్లకాడి సూర్యం తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ తరపున పూర్తి స్థాయిలో ప్రతీ బస్తిలో ఓటర్ మహాశాయులను కలిసి ఫారంని నింపడం జరిగింది,ఈ యొక్క సార్ ఫారం మాయొక్క పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాలతో రాజేంద్రనగర్ సీనియర్ నాయకులు ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యములో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూర్తి స్థాయిలో పని చేయడం జరిగింది,ఎడ్లకాడి చంద్రశేకర్,గోల్కొండ లేవిరాజ్,కవ్వగూడెం జనార్దన్,గౌతమ్,అనిల్ కుమార్,రాము,నరేష్,ఎరుకలి అశోక్,నవీన్,పవన్కళ్యాణ్ తదితరులు సార్ కారిక్రమములో పాల్గొన్నారు.

## గణన సార్ పామ్స్ తీసుకోని ప్రతి ఒక్కరూ నింపీవ్వలి

### : గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్..



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** గణన సార్ పామ్స్ తీసుకోనివాళ్లకి రేపు ఉదయం 7:00 గంటలకి ప్రతి ఇంటికి వచ్చి ఇస్తారు కనుక ప్రతి ఒక్కరు పామ్స్ తీసుకొని నింపి ఇవ్వాలి టైం ఎక్కువగా లేదు కాబట్టి,ముఖ్య గమనిక..ఏమిటి అంటే 2002లో ఓటు వేసిన మన పెద్దలకి 2002 లెస్ట్ ఈ (AP30204057929) ఈవీ తెలవదు కాబట్టి చదుకున్న ప్రతిఒక్కరు లీస్ట్ లో ఉన్న నంబర్స్ అందుబాటులో ఉంచుకోవాలి,టైం తక్కువ ఐనా కొద్ది ఇబ్బంది ఐతది 18 వ తేదీ వరకి ఇవ్వాలి.ఇవ్వని ఏడేళ మీ ఓటు హక్కు కోల్పోతారు ఈవిషయం గురుతుపెట్టుకోండి.గమనిక..గ్రామ ప్రజలందరూ ఈ సమాచారాన్ని ఇతరులకు కూడా తెలియజేసి,అర్హులైన ప్రతి ఒక్కరూ తమ సార్ ఫారమ్‌లను పూర్తి చేసుకునేలా సహకరించగలరని మీ గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్.

## హత్యాయత్నం కేసు నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలి, పెద్దపల్లి జర్నలిస్టుల డిమాండ్



**మంథని / పెద్దపల్లి, నేటి శుభోదయ :** జర్నలిస్టుపై జరిగిన దాడి ఘటనలో నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని పెద్దపల్లి జిల్లా జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం విలేకరులు మాట్లాడుతూ, జర్నలిస్టుపై జరిగిన దాడి కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని, అది ప్రజాస్వామ్య విలువలపై, భావ ప్రకటన స్వేచ్ఛపై, ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించే హక్కుపై జరిగిన దాడిగా అభివర్ణించారు. సమాజంలో జరుగుతున్న విషయాలను నిర్భయంగా ప్రజలకు చేరవేయడం జర్నలిస్టుల బాధ్యత అని, అలాంటి విధులు నిర్వహిస్తున్న పాత్రికేయులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిపై చట్టంలోని కఠినమైన సెక్షన్ల కింద, ముఖ్యంగా హత్యాయత్నం కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని వారు పోలీసు అధికారులను కోరారు. నిందితులకు చట్ట ప్రకారం కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎలాంటి భయాందోళనలు లేకుండా తమ విధులు నిర్వర్తించేలా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం భద్రత కల్పించాలని కోరారు. మీడియా స్వేచ్ఛను హరించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. గాయపడిన జర్నలిస్టు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్, ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు యూనియన్ వ్యవస్థాపకుడు అరెల్లి మల్లేష్, ప్రవీణ్ రెడ్డి, కాల్వ రమేష్, బందెల రాజశేఖర్, సుధాకర్, సంపత్, రాజు, ధార మధు, తిరుపతి, శంకర్, శ్రీనివాస్,జైపాల్, అక్షయ్, శ్రీనివాస్,భాస్కర్,భూమేష్,శ్రీకాంత్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రాజకీయ విమర్శలు కాదు.. ప్రజల ప్రాణాలు కాపాడండి

**కేశంపేట, నేటి శుభోదయ :** కొత్తూరు సమీపంలోని డంపింగ్ యార్డ్ సమస్యను రాజకీయాలకు వేదికగా మార్చి సామాన్య ప్రజల ప్రాణాలతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చదరంగం ఆడుతున్నాయని బీజేపీ సీనియర్ నాయకుడు తలసాని పవన్ కుమార్ రెడ్డి విమర్శించారు. మంగళవారం కేశంపేట మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం కంటే రాజకీయ ప్రయోజనాలకే రెండు పార్టీలు ప్రాధాన్యం ఇస్తున్నాయని ఆరోపించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ సమస్యను పరిష్కరించలేదని, ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం మాట్లాడుతోందని కాంగ్రెస్ విమర్శిస్తోందన్నారు. మరోవైపు, ఎన్నికల సమయంలో డంపింగ్ యార్డ్‌ను తరలిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ వాగ్దానాన్ని అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ ఆరోపిస్తోందన్నారు. అయితే ఈ పరస్పర ఆరోపణల మధ్య కాలుష్యం, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న కొత్తూరు ప్రజల సమస్య మాత్రం పరిష్కారం కాకుండా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. "అధికారంలో ఉంటే ఒకరిని ఒకరు నిందించుకోవడం కాదు, ప్రజల ప్రాణాలను కాపాడే చర్యలు తీసుకోవాలి. కాలుష్యంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్న పరిస్థితిని వెంటనే అరికట్టాలి" అని పవన్ కుమార్ రెడ్డి అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ విమర్శలను పక్కనపెట్టి కొత్తూరు డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు.



## బృందావన్ కాలనీలో సమస్యలపై అధికారులతో కలిసి పర్యటించిన తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు బస్తీలో నెలకొన్న సమస్యలపై రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజవర్గం ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు తో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పైపులైన్ సమస్యలు అదేవిధంగా మెన్యువల్ కవర్స్ పరిశుభ్రత తదిత సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పునరారితం కాకుండా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా స్థానిక నాయకులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని బస్తి కాలనీలలో సమస్యలు రాకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల భాస్కర్ యాదగిరి,జై రామ్,దీపక్, గణేష్, భరద్వాజ్, రితిష్ శర్మ, దీపక్ సింగ్, రేఖ అనితా, షాలిని, స్థానిక యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఓటరు జాబితా వివరాలను వేగవంతం చేయాలి

### - గ్రామాలను పరిశీలించిన తహసీల్దార్ కె. శ్రీనివాస్

**వనపర్తి, నేటి శుభోదయ :** చిన్నంబావి మండలంలోని ఓటరు జాబితా ప్రత్యేక సవరణను వేగవంతం చేయాలని అర్హులైన ప్రతి ఓటరును గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర సవరణ) ప్రక్రియను పూర్తి చేయాలని తహసీల్దార్ కె. శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని వెలగొండ, భీమ్ల తండా, మియాపూర్, బెక్కెం గ్రామాల పోలింగ్ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, డిజిటలైజేషన్ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన, తప్పులు లేకుండా పూర్తి చేయాలని బీఎల్‌వోలు, జీపీవోలకు సూచించారు. ఓటరు జాబితా సవరణలో నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. పరిశీలనలో మండల గిర్దావర్ కురుమూర్తి, సూపర్‌వైజర్లు, బీఎల్‌వోలు, జీపీవోలు, గ్రామ నాయకులు, ఓటర్లు పాల్గొన్నారు.





# (సర్) కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ రమేష్

## - మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, యువ నాయకుడు వానరాసి వెంకటేష్

**తలకొండపల్లి, నేటి శుభోదయ :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ సర్ లో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ పారాన్ని బి ఎల్ ఓ కు రాసి అందించాలని ఎమ్మార్వో రమేష్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం వెల్జాల్ గ్రామం పరిధి లోని ఇస్రాయపల్లిలో మంగళవారం ఆయన సర్ ప్రక్రియలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియలో తప్పకుండా పాల్గొనాలని ఒకవేళ పాల్గొని నీ యెడల ఓటరు లిస్టు నుండి పేరు తొలగించబడునని సూచించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మాజీ కో అప్షన్ నెంబర్ ముజాబుర్ రహ్మాన్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వానరాశి వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు విజయ్ కుమార్, జంగయ్య, నాయకులు రాజు జిపిఓ రమేష్ యాదవ్ , గ్రామ నాయకులు రమేష్ , శ్రీశైలం, రాజు, మహేష్, సాయి కిరణ్, నరేష్,బాలస్వామి,ఆంజనేయులు, పవన్, వెంకటేష్, శ్రీకాంత్ , తదితరులు పాల్గొన్నారు





# అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య బాధ్యతలు స్వీకరణ




**రాజేంద్ర నగర్, నేటి శుభోదయ :** హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ చేసి,స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# టీకాల ద్వారా నియంత్రించే వ్యాధులపై జిల్లా స్థాయి శిక్షణ

**నిజామాబాద్, నేటి శుభోదయ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టీకాల ద్వారా నియంత్రించే వ్యాధులపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ట్రైనర్ ఆఫ్ ట్రేనిగా వ్యవహరించిన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ....రాష్ట్రంలో 8 జిల్లాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగిందని,అందులో నిజామాబాద్ ఒకటి అన్నారు.వ్యాక్సిన్ ప్రివెన్టబుల్ డిసీజెస్ సిస్టమేటిక్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం అనే పోర్టల్ ద్వారా ఇకనుంచి జిల్లా స్థాయిలో కాకుండా పీహెచ్సీ స్థాయిలోనే టీకాల ద్వారా నియంత్రించే వ్యాధులను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఆబ్జెక్టివ్స్ 1.ప్రధానంగా టీకాల ద్వారా నియంత్రించ వ్యాధుల యొక్క తీవ్రతను తగ్గించడం.2.అకస్మాత్తుగా ఒకేసారి ఎక్కువ మొత్తంలో వ్యాధులతో బాధపడే వ్యక్తులను అవుట్ బ్రేక్స్ ను గుర్తించడం. 3.వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలయొక్క నాణ్యతను సమీక్షించడం.4.ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనలు కనుగుణంగా పర్యవేక్షించడం.5.సూచించిన సమయంలోనే అన్ని పనులు పూర్తి చేయడం లాంటివి చేయాలన్నారు. పోలియో,మీజిల్స రూబెల్లా,డిఫ్తీరియాకు సంబంధించి వ్యాధి లక్షణాలు గలవారు ఒకే ప్రాంతంలో సుమారు 5 కేసుల కంటే ఎక్కువ నమోదయితే దాన్ని అవుట్ బ్రేక్ అంటామని అన్నారు.యాక్టివ్ కేసు ఫైండింగ్ ద్వారా అక్యూట్ ఫ్లసిడ్ పెరాలసిస్ లాంటి కేసులను గుర్తించిన వెంటనే మలం శాంపిల్ తీయాలని అన్నారు.చర్మంపై దద్దుర్లతో కూడిన జ్వరం ఉంటేముక్కు నుండి తీసిన స్వాబ్,గొంతు నుండి తీసిన స్వాబ్ కానీ,సీరం శాంపుల్ కానీ,మూత్రం శాంపుల్ కానీ తీసి దానిని జాగ్రత్తగా ప్రోటోకాల్ కనుగుణంగా ప్యాక్ చేసి హైదరాబాద్ ఐపిఎం కు కేసు ఇన్వెస్టిగేషన్ ఫామ్ ను ఆన్లైన్లో వివరాలు నమోదు చేసి పంపాలన్నారు.పోలియో ఏఎఫ్ పీ కేసులు టార్గెట్ సంవత్సరానికి 10 అయితే రెండింటిని పంపడం జరిగిందన్నారు.మీజిల్ రూబెల్లా సంవత్సరానికి 35 కు గాను 22 శాంపిల్స్ను పంపగా అందులో 14 పాజిటివ్ వచ్చాయన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ మాట్లాడుతూ....టీకాల ద్వారా నియంత్రించే వ్యాధులను సమగ్రంగా పకడ్బందీగా గుర్తించి,నమూనాలను సేకరించి పంపించాలన్నారు. ఇంకా జాతీయ నులుపురుగుల నివారణ దినోత్సవం పై జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ఆరోగ్య మహిళపై వైద్యాధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పిఎస్సి,సిఎస్సి ల వైద్యాధికారులు, రిపోర్టింగ్ అధికారులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





# పారాక్వాట్ కలుపు మందుపై కేంద్రం నిషేధం

## - రైతుల ఆరోగ్య పరిరక్షణకు చారిత్రాత్మక నిర్ణయం : డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ)




**ఖమ్మం, నేటి శుభోదయ :** రైతుల ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ, సురక్షిత వ్యవసాయ విధానాల దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పారాక్వాట్ కలుపు మందుపై దేశవ్యాప్త నిషేధ నిర్ణయం చారిత్రాత్మకమని శ్రీరక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ) పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు నేటి నుండి పారాక్వాట్ కలుపు మందు దిగుమతి, తయారీ, నిల్వ, అమ్మకం, రవాణా, వినియోగంపై దేశవ్యాప్తంగా నిషేధం అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రపంచంలోని 70కి పైగా దేశాలు ఈ అత్యంత ప్రమాదకర రసాయనాన్ని నిషేధించగా, భారతదేశం కూడా అదే దిశగా అడుగులు వేయడం రైతుల ప్రాణాలను కాపాడే చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డా. జీవీ మాట్లాడుతూ శ్రీరక్ష ఆరోగ్య యాత్ర ద్వారా ఖమ్మం జిల్లాలోని సుమారు 100 గ్రామాల్లో రైతులకు పారాక్వాట్ వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, విష ప్రభావాలు, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు వంటి కీలక అవయవాలపై కలిగే నష్టాలు, అలాగే ప్రాణాపాయ పరిస్థితులపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ ప్రజా ఆరోగ్య ఉద్యమంలో సీనియర్ వైద్యులు డా. షేక్ ఏడుకొండలుతో పాటు శ్రీరక్ష ఆరోగ్య యాత్ర బృందం గ్రామాల్లో ప్రత్యక్షంగా పర్యటిస్తూ రైతుల్లో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు.పారాక్వాట్ పూర్తిస్థాయిలో నిషేధించబడే వరకు ప్రజా ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా తమ పోరాటాన్ని నిరంతరం కొనసాగించామని, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతుల ఆరోగ్య భద్రత కోసం సాగిన ఉద్యమానికి లభించిన గొప్ప విజయంగా భావిస్తున్నట్లు డా. జీవీ తెలిపారు.ఇంతకుముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా పారాక్వాట్‌పై నిషేధ చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిషేధాన్ని అమలు చేయడం రైతు సంక్షేమానికి మరింత బలాన్నిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు డా. గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ) కి అభినందనలు తెలియజేస్తూ, రైతుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆయన చేపట్టిన నిరంతర అవగాహన కార్యక్రమాలను ప్రశంసించారు.చింతకాని గ్రామ సర్పంచ్ మనోహర్, బోనకల్ గ్రామ సర్పంచ్ జ్యోతికొండ, ముష్టికుంట్ల గ్రామ సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు, గువ్వల గూడెం గ్రామ సర్పంచ్ జ్యోతి, రావినూతల గ్రామ సర్పంచ్ భద్రు, కాకరవాయి గ్రామ సర్పంచ్ ఉపేందర్, ఆళ్లపాడు గ్రామ సర్పంచ్ కోటేశ్వరరావు, చిరుమర్రి గ్రామ సర్పంచ్ రాంబాబు తదితర గ్రామ పంచాయతీ సర్పంచులు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, రైతుల ఆరోగ్య పరిరక్షణ కోసం డా. జీవీ చేసిన విశేష కృషిని అభినందించారు.అదేవిధంగా, రైతుల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా భావించి ఈ కీలక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి డా. గోంగూర వెంకటేశ్వర్లు (జీవీ) హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు."రైతు ఆరోగ్యం – దేశ ఆరోగ్యం. సురక్షిత వ్యవసాయమే సుస్థిర భారతానికి పునాది." అనే సందేశంతో ప్రతి రైతు ప్రమాదకర రసాయనాల వినియోగాన్ని పూర్తిగా నివారించి, సురక్షితమైన శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని డా. జీవీ పిలుపునిచ్చారు.

# శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో మహా చండియాగం

**వరంగల్ , నేటి శుభోదయ :** స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర నిజ జ్యేష్ఠ ఆశాడ శుద్ధ పాడ్యమి మంగళవారం కాశిబుగ్గలో మహా చండీయాగం శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు మంత్రోచ్ఛరణ ములతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాలయ చైర్ పర్సన్ గోసికొండ శకుంతల సుధాకర్ మహా చండీ యాగానికి విచ్చేసి మాట్లాడుతూ. . వ ర ంగ ల్ కాశిబుగ్గ ప్రాంతంలో నిర్మితమైన శ్రీ రంగనాథస్వామి ఆలయం (హరిముకుంద పండా చేత నిర్మితమైనది) సమీపంలోని శ్రీ హన్మద్గిరి రంగనాయకస్వామి ఆలయం కాకతీయులు నిర్మించినటువంటి ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాయక స్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు మంత్రోచ్ఛరణములతో వ్యాస మహర్షి రచించిన మార్కండేయ పురాణంలో దుర్గాదేవిని స్తుతిస్తూ సాగే ఏడువందల శ్లోకాల స్తుతిని దుర్గాసప్తశతి అంటారు. దీనికే చండీ సప్తశతి అని కూడా పేరుంది. హోమగుండంలో అగ్ని ప్రతిష్ఠను గావించి ఈ దుర్గాసప్తశతి మంత్రాలను జపించడం వల్ల చండీయాగం జరిగిందని ఆమె తెలిపారు. చైర్ పర్సన్ తో పాటు ధర్మకర్తలు నీలం అరుణ శ్రీనివాస్, పల్లకొండ రాజమణి రమేష్, పిట్టల కొటేశ్వర్, మేడికుర్తి లోకేష్,ఆలయ ఈవో.ఎన్, వెంకట్రావు ఆధ్వర్యంలో మహా చండీ హోమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాంజనేయ ఆలయ చైర్మన్ దాసరి రాజేష్ ధర్మకర్త కుడికాల కోటేశ్వర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కిరెడ్డి పూర్ణిందర్ రెడ్డి మరియు దేవాలయ మాజీ కో–కన్వీనర్ ఆకేన వెంకటేశ్వర్లు మరియు చండీ హోమంలో పాల్గొన్న దంపతులు స్వర్గం కవిత దశరథం, క్యాతం రవీందర్, మహేష్, సతీష్, రాజ్ కుమార్ దంపతులు మరియు భక్తులు మహా చండీ యాగంలో ఉన్నారు. తదనంతరం భక్తులచే మహా అన్నప్రసాద వితరణ స్వీకరించారు.





Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620